

3 లో..

టిసిఎస్‌కు రూ.11,909 కోట్ల లాభాలు

NEELAGIRI VARTHA TELUGU DAILY

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

APTEL/2009/31957 తెలుగు దినపత్రిక



3 లో..

రేతన్ టిఎంటి లాభాల్లో 233 శాతం వృద్ధి

తెలంగాణ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, శనివారం 12-10-2024 సంపుటి : 15 సంచిక : 105, పేజీలు 13 వెల : 4/-

## పేదలకు కార్పొరేట్ స్థాయి విద్య అందించడమే లక్ష్యం



- ఇందిరమ్మ కలలుగన్న రాజ్య స్థాపనకు అడుగులు
- 150 కోట్లతో అధునాత స్కూల్? బిల్డింగ్స్ నిర్మాణం
- శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం రేవంత్? వెల్లడి
- ఒకే రోజు 28 చోట్ల భూమి పూజ మహోత్సవం
- సమీకృత గురుకులాల నిర్మాణాలకు శంకుస్థాపన
- షాద్‌నగర్ నియోజకవర్గంలోని కొందుర్గులో సీఎం రేవంత్

గార్త 2లో

పేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి నాణ్యతతో కూడిన విద్యను అందించాలన్న లక్ష్యంతో సమీకృత గురుకులాల నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. తొలిదశలో 28 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను తీసుకురావాలని సీఎం రేవంత్ నిర్ణయించారు. ప్రస్తుతం ఉన్న గురుకులాలను కొనసాగిస్తూనే.. అత్యాధునిక వసతులతో సమీకృత భవనాలను నిర్మించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది.



విజయదశమి శుభాకాంక్షలు

అష్టైశ్వర్యాలు
ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో ఎల్లవేళలా సంతోషంగా ఉండాలని భగవంతున్ని కోరుకుంటూ....
మీ..
నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక
ఎడిటర్ & పత్రిక సిబ్బంది



## సీఎం రేవంత్ రెడ్డి ముందు దానికి సమాధానం చెప్పాలి

వార్త 2లో

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి..

మూసీ పరివాహక ప్రాంతాల్లో పేదోళ్ల ఇళ్లు కూల్చడాన్ని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి మరోసారి ఖండించారు. వారికి బీజేపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో ప్రజలు ఎంతో కష్టపడి చిన్నచిన్న స్థలాలు కొనుక్కున్నారని, వారికి ప్రభుత్వమే అన్నీ అనుమతులు ఇచ్చి ఇప్పుడు కూలుస్తామని చెప్పడం దారుణమని ఆయన అన్నారు.

## ఈ ఇష్యూ ఆ రోజే క్లోజ్

### హీరో నాగార్జున, కొండ సురేఖ అంశంపై స్పందించిన పీసీసీ చీఫ్

హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి

బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌పై విమర్శలు గుప్పిస్తున్న క్రమంలో హీరో అక్కినేని నాగార్జున కుటుంబంపై చేసిన వ్యాఖ్యలను తెలంగాణ అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ వెనక్కి తీసుకున్నారని పీసీసీ అధ్యక్షుడు బి. మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ ఇష్యూ ఆ రోజే క్లోజ్ అయిందన్నారు. రేవంత్ కేబినెట్ నుంచి కొండా సురేఖను తప్పిస్తొంటూ జరుగుతున్న ప్రచారంలో ఏ మాత్రం వాస్తవం లేదన్నారు.





## విద్యను అంతర్జాతీయ స్థాయిలో తీసుకువెళతాం..

హుస్నాబాద్‌కు అంతర్జాతీయ స్థాయిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ రావడంతో విద్యా రంగంలో హుస్నాబాద్ మరింత ముందుకు తీసుకువెళతా మని,.. హుస్నాబాద్ నియోజకవర్గం, కోహెడ మండలం, తంగలపల్లి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు భూమి పూజ చేసుకు న్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

వార్త 2లో

## రాష్ట్ర వ్యాప్తంగా 28 ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌కు శంకుస్థాపన: మంత్రి పొంగులేటి

ఖమ్మం జిల్లా నీలగిరి వార్త ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 28 ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌కు శంకుస్థాపన చేసుకుంటున్నామని, పేదల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధతో పనిచేస్తోందని, విద్య వైద్యానికి ఇందిరమ్మ ప్రభుత్వం పెద్దపీట వేసిందని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఖమ్మం రూరల్ మండలం, పొన్నెకల్‌లో నూతనంగా నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం అమ్మ ఆదర్శ పథకంతో రూ. 657 కోట్లతో ప్రభుత్వం వచ్చిన మూడునెల్లోనే చేపట్టి సౌకర్యాలు కల్పించిందని చెప్పారు.





2లో

## హైదరాబాద్ రోడ్లన్నీ ఖాళీ..

దసరా పండగ వేళ.. భాగ్యనగరం నిర్మానుష్యంగా మారింది. పండగ కోసం నగర ప్రజలు స్వస్థలాలకు వెళ్లారు. దీంతో నగరంలోని రహదారులన్నీ బోసిపోయాయి. అలాగే నగరంలోని ఆర్టీసీ బస్సులు సైతం ప్రయాణికులు లేకుండా ఖాళీగా తిరుగుతున్నాయి. దసరా పండగ నేపథ్యంలో వరుసగా సెలవులు రావడంతోపాటు నగర జీవులు.. వారి వారి స్వస్థలాలకు పయనమయ్యారు.

## యుద్ధాలతో తీవ్ర నష్టాలు

- లావోస్ ఈస్ట్ అసియా సమ్మిట్‌లో ప్రధాని మోదీ
- ఈ యుద్ధాలతో నష్టపోతున్నది సౌత్ దేశాలే
- ఉగ్రవాదంతోనూ శాంతికి పెను ప్రమాదం
- కలిసికట్టుగా ఎదుర్కొంటేనే మానవళికి మనుగడ

2లో



## తెలంగాణకు అకున్ సబర్వాల్..

హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి

సీనియర్ ఐపీఎస్ అధికారి అకున్ సబర్వాల్ ను పేరెంట్ క్యాడర్ అయిన తెలంగాణకు తిరిగి పంపిస్తూ కేంద్ర ప్రభుత్వ అండర్ సెక్రెటరీ సంజీవ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. గత కొన్నేళ్లుగా ఇండో టిబెటన్ బార్డర్ ఆఫ్ పోలీస్ ఐజీగా పని చేస్తున్నారు. అకున్ సబర్వాల్ ను ప్రీ మ్యాచ్యూర్ రిపాట్రియేషన్ ద్వారా తెలంగాణకు పంపిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.



# సీఎం రేవంత్ రెడ్డి ముందు దానికి సమాధానం చెప్పాలి

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి..

హైదరాబాద్: నీలగిరి వార్త ప్రతినిధి

మూసీ పరివాహక ప్రాంతాల్లో పేదోళ్ల ఇళ్లు కూల్చడాన్ని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి మరోసారి ఖండించారు. వారికి బీజేపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో ప్రజలు ఎంతో కష్టపడి చిన్నచిన్న స్థలాలు కొనుక్కున్నారని, వారికి ప్రభుత్వమే అన్నీ అనుమతులు ఇచ్చి ఇప్పుడు కూలుస్తామని చెప్పడం దారుణమని ఆయన అన్నారు. కూల్చివేతలు అంత ఈజీ కాదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే స్వయంగా మూసీ ప్రాంతంలో పర్యటించి ప్రజలను ఒప్పించాలని డిమాండ్ చేశారు.

**బెదిరింపులకు దిగుతారా?**

మూసీ రిటర్నింగ్ వాల్ నిర్మించి కూడా సుందరీకరణ చేయెచ్చని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. అన్నీ డ్రైనేజీలు మూసీలోనే కలుస్తున్నాయని, కనీసం శుద్ధి జరగకుండా నేరుగా నదిలోనే మురుగునీరు కలుస్తోందని ఆయన చెప్పారు. గంగా నదిపై కేంద్ర ప్రభుత్వం అతి తక్కువ ఖర్చుతో శుద్ధి చేస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మూసీ సుందరీకరణకు రూ.1.50లక్షల కోట్లు అవసరం లేదని స్పష్టం చేశారు. రేస్ కోర్స్ స్థలం అమ్మేసి మరీ సుందరీకరణ చేయడం సరైంది కాదని అభిప్రాయపడ్డారు. ప్లాన్ లేకుండా ఇళు కూల్చివేస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం సరైన పద్ధతి కాదన్నారు. సీఎం దుందుడుకుగా వ్యవహరిస్తానంటే కుదరదని కేంద మంత్రి హెచ్చరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇలాగే ప్రజలపై బెదిరింపులకు పాల్పడిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హైడ్రాకు గవర్నర్ చట్టబద్ధత కల్పించడం సాధారణ ప్రక్రియ అని, బాధితులు ఎవరూ భయపడొద్దని చెప్పారు. మూసీ బాధితుల కోసం బీజేపీ పోరాటం చేస్తోందని ఆయన మరోసారి చెప్పుకొచ్చారు.

**మురుగునీరు ఏం చేస్తారు?**

ప్రజలు బలహీనులు కాదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైడ్రా అంటే భూతం కాదని, గతంలోనూ అక్రమ నిర్మాణాలను ప్రభుత్వం కూల్చేదని ఆయన చెప్పారు. అయితే ప్రస్తుతం దాని పేరును మార్చారని, అదే హైడ్రా అని చెప్పారు. హైడ్రా ముందుగా మూసీ నదిలో ఉన్న బస్ డిపో, మెట్రో పిల్లర్స్‌ను కూల్చాలని కేంద్ర మంత్రి డిమాండ్ చేశారు. వాటిని కూల్చకుండా ముందుగా పేదవారి ఇళ్లు ఎలా పడకొడతారంటూ ఆయన ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయిలోకి వెళ్లి అభిప్రాయాలు తెలుసుకునేందుకు సీఎం రేవంత్ రెడ్డి రావాలని డిమాండ్ చేశారు. మూసీలో కలిసే మురుగునీరు ఏం చేస్తారో ముందు సమాధానం చెప్పాలని సీఎంను డిమాండ్ చేశారు. నగరంలోని అన్ని ప్రాంతాల మురుగునీరు వచ్చి మూసీలోనే కలుస్తోందని తెలిపారు. దీనిపై సీఎం ముందుగా వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నేతలు తనను సంప్రదించారని వస్తున్న వార్తలను కిషన్ రెడ్డి ఖండించారు. తనను ఇప్పటివరకూ ఎవరూ సంప్రదించలేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

**మాకే ఓట్లు..**

ఈ సందర్భంగా జమ్మూకాశ్మీర్ ఎన్నికలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. ఆ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో 98శాతం హిందువుల ఓట్లు తమకే వచ్చాయని కిషన్ రెడ్డి చెప్పారు. కశ్మీరీ పండిట్లు మొత్తం తమకే ఓట్లు వేశారని చెప్పారు. ఆర్టికల్ 370రద్దు ఓ చరిత్ర అని, దాన్ని తిరిగి తీసికొని వచ్చే అవకాశమే లేదన్నారు. చిన్న ఘటనా చోటు చేసుకోకుండా 60 శాతం ఓటింగ్ జరిగిందని ఆయన చెప్పారు. ఫేక్ నోట్లు నియంత్రించామని, టెర్రరిజాన్ని అరికట్టగలిగామని కిషన్ రెడ్డి చెప్పుకొచ్చారు. ఐఎస్ఐపై కఠిన చర్యల కారణంగానే ఇదంతా జరిగిందని కేంద్ర మంత్రి చెప్పారు. జార?ండ్‌లో జరిగే ఎన్నికల్లోనూ తామే గెలవబోతున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు. పాకిస్థాన్‌ను ప్రపంచ దేశాల ముందు దోషిగా నిలబెట్టామని, చైనా ఆహారం, ఆయుధాలు పాకిస్థాన్‌కు ఇస్తోందని మండిపడ్డారు. కాశ్మీర్‌లో పాక్ ఆటలు ఇకపై సాగనివ్వమని కిషన్ రెడ్డి హెచ్చరించారు.

# యుద్ధాలతో తీవ్ర నష్టాలు

లావోస్ ఈస్ట్ అసియా

సమ్మిట్‌లో ప్రధాని మోదీ

ఈ యుద్దాలతో నష్టపోతున్నది

సౌత్ దేశాలే

ఉగ్రవాదంతోనూ

శాంతికి పెను ప్రమాదం

కలిసికట్టుగా ఎదుర్కొంటేనే

## మానవళికి మనుగడ

న్యూఢిల్లీ:నీలగిరి వార్త ప్రతినిధి

ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న ఘర్షణలు గ్లోబల్ సౌత్ దేశాలపై అత్యంత ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. లావోస్‌లోని 19వ ఈస్ట్ ఆసియా సమ్మిట్‌లో శుక్రవారం ప్రసంగిస్తూ.. తాను బుద్ధుడి బోధనలను అనుసరించే దేశం నుంచి వచ్చానని పేర్కొన్నారు. ఇది యుద్ధాల యుగం కాదని.. యుద్ధంతో సమస్యలకు పరిష్కారాలు లభించవు అని అన్నారు.

**ప్రపంచ శాంతికి ఉగ్రవాదంతో ముప్పు..**

ప్రపంచ శాంతిభద్రతకు ఉగ్రవాదం సైతం తీవ్రమైన సవాలుగా మారిందని ప్రధాని మోదీ అన్నారు. దీన్ని ఎదుర్కొనేందుకు మానవత్వంపై విశ్వాసమున్న శక్తులన్నీ కలసికట్టుగా పనిచేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా సైబర్, సముద్ర, అంతరిక్ష రంగాల్లో పరస్పర సహకారాన్ని బలోపేతం చేసుకోవాలని కోరారు. సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రత, అంతర్జాతీయ చట్టాలను అందరూ గౌరవించాలని అన్నారు. సమస్యల పరిష్కారానికి చర్చలకు, దౌత్యానికి ప్రాధాన్యమివ్వాలని మోదీ అభిలంషించారు. యురేషియా, పశ్చిమాసియాల్లో శాంతి స్థిరత్వం పునరుద్ధరించాలని పేర్కొన్నారు.ఐక్య రాజ్యసమితి చట్టాలకు లోబడి సముద్ర కార్యకలాపాలు జరగాలని ఈ సదస్సులో మోదీ స్పష్టం చేశారు. ఈ సదస్సులో ముందుగా ఇటీవల వియత్నాంలో యాగి తుపాను కారణంగా మరణించినవారికి సంతాపం ప్రకటించారు.

# పేదలకు కార్పొరేట్ స్థాయి విద్య అందించడమే లక్ష్యం

ఇందిరమ్మ కలలుగన్న రాజ్య

స్థాపనకు అడుగులు

150 కోట్లతో అధునాత స్కూల్?

బిల్డింగ్స్? నిర్మాణం

శంకుస్థాపన కార్యక్రమంలో

సీఎం రేవంత్? వెల్లడి

ఒకే రోజు 28 చోట్ల భూమి

పూజ మహోత్సవం

సమీకృత గురుకులాల

నిర్మాణలకు శంకుస్థాపన

షాద్‌నగర్ నియోజకవర్గంలోని

కొందుర్గులో సీఎం రేవంత్

లక్ష్మీపురంలో ఉప ముఖ్యమంత్రి

భట్టి విక్రమార్క

పొన్నెకల్లులో మంత్రి

పొంగులేటి.. నల్గొండలో మంత్రి

కోమటిరెడ్డి





**హుస్నాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ భూమి పూజ**

హైదరాబాద్ : నీలగిరి వార్త ప్రతినిధి

పేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి నాణ్యతతో కూడిన విద్యను అందించాలన్న లక్ష్యంతో సమీకృత గురుకులాల నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. తొలిదశలో 28 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను తీసుకురావాలని సీఎం రేవంత్ నిర్ణయించారు. ప్రస్తుతం ఉన్న గురుకులాలను కొనసాగిస్తూనే.. అత్యాధునిక వసతులతో సమీకృత భవనాలను నిర్మించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దీనిలో భాగంగా కొడంగల్, మధిర, హుస్నాబాద్, నల్లగొండ, హుజూర్‌నగర్, మంథని, ములుగు, పాలేరు, ఖమ్మం, వరంగల్, కొల్లాపూర్, అందోల్, చాంద్రాయణగుట్ట, మంచిర్యాల, భూపాలపల్లి, అచ్చంపేట, స్టేషన్ ఘన్‌పూర్, తుంగతుర్తి, మునుగోడు, చెన్నూరు, షాద్‌నగర్, జడ్చర్ల, పరకాల, నారాయణఖేడ్, దేవరకద్ర, నాగర్‌కర్నూలు, మానకొండూరు, నర్సంపేటలో సమీకృత భవనాలను నిర్మించనుంది. ఇక ఈ 28 ప్రాంతాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సహా పలువురు మంత్రులు, ప్రజా ప్రతినిధులు శుక్రవారం భవన నిర్మాణాలకు భూమి పూజ చేశారు.

**కొందుర్గులో సీఎం రేవంత్ రెడ్డి..**

షాద్‌నగర్ నియోజకవర్గంలోని కొందుర్గులో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం 10 సంవత్సరాల్లో రాష్ట్ర ప్రజలకు చేసింది ఏమిలేదని విమర్శించారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు 10,006 పోస్టులు డీఎస్సీ ద్వారా ఇచ్చామని చెప్పారు. ఉపాధ్యాయుల బదిలీలతో పాటు ఉద్యోగ ఉన్నతి ఇందిరమ్మ ప్రభుత్వం కల్పించిందని, గత ప్రభుత్వం అనేక స్కూల్స్ పెట్టిందే తప్ప పక్క వసతి కల్పించడంలో విఫలమైందని ఆరోపించారు.

**150 కోట్లతో అధునాతమైన పాఠశాలలు..**

ఇందిరమ్మ ప్రభుత్వం కులమతాలకు అతీతంగా అంతర్జాతీయ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని సీఎం రేవంత్ అన్నారు.

# విద్యను అంతర్జాతీయ స్థాయిలో తీసుకువెళతాం..

కరీంనగర్ జిల్లా: నీలగిరి వార్త ప్రతినిధి

హుస్నాబాద్‌కు అంతర్జాతీయ స్థాయిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ రావడంతో విద్యా రంగంలో హుస్నాబాద్ మరింత ముందుకు తీసుకువెళతామని,.. హుస్నాబాద్ నియోజకవర్గం, కోహెడ మండలం, తంగలపల్లి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు భూమి పూజ చేసుకు న్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ.. విద్యార్థి నాయకు డిగా మీ అందరి ఆశీర్వాదంతో హుస్నాబాద్ ఎమ్మెల్యే అయి మంత్రి అయ్యానని, విద్యా , వైద్యం , టూరిజం, పరిశ్రమలు, వ్యవసాయం, ఉపాధి కల్పన అన్నింటిపై దృష్టి సరించామని చెప్పారు. జీవో 190 ద్వారా నాలుగు గురుకులాలు ఒకే కాంప్లెక్స్‌గా విద్యను అంతర్జాతీయ స్థాయిలో తీసుకుపోవడానికి ఏర్పాటు చేశామన్నారు. నాలుగవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ఇక్కడే చదువుకునేల భవనాల నిర్మాణం జరుగుతుందన్నారు.విద్యా శాఖ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్ద ఉన్నప్పటికీ వివిధ విద్యా కార్యక్రమాల్లో తాను కూడా భాగస్వామిని అయ్యానని మంత్రి పొన్నం తెలిపారు. రాష్ట్రంలో 25 వేల పాఠశాలలకు రూ.1100 కోట్లతో మౌలిక వసతులు కల్పించామని, స్కూల్స్‌కు ఉచిత విద్యుత్, డ్రింకింగ్ వాటర్, శానిటేషన్ సిబ్బందికి జీతాలపై ప్రత్యేక చొరవ తీసుకోవడం జరిగిందన్నారు. దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న ఉపాధ్యాయులకు19 వేల ప్రమోషన్‌లు, 35 వేల బదిలీలు చేశామని, డీఎస్సీ ద్వారా 10 వేల మందికి నియామక పత్రాలు అందించామని చెప్పారు. గురుకులలో మెస్ బకాయిలు చెల్లించడంతో పాటు, అద్దె బకాయిలు కూడా చెల్లిస్తున్నామని, రూ. 5 వేల కోట్లతో ఈ పాఠశాలల ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవనాల నిర్మాణం జరుగుతుందన్నారు. రూ.180 కోట్లతో ఒక్కో పాఠశాల నిర్మాణం జరుగుతుందని మంత్రి తెలిపారు.

# హైదరాబాద్ రోడ్లన్నీ ఖాళీ..

హైదరాబాద్: నీలగిరి వార్త ప్రతినిధి

దసరా పండగ వేళ.. భాగ్యనగరం నిర్మానుష్యంగా మారింది. పండగ కోసం నగర ప్రజలు స్వస్థలాలకు వెళ్లారు. దీంతో నగరంలోని రహదారులన్నీ బొసిపోయాయి. అలాగే నగరంలోని ఆర్టీసీ బస్సులు సైతం ప్రయాణికులు లేకుండా ఖాళీగా తిరుగుతున్నాయి. దసరా పండగ నేపథ్యంలో వరుసగా సెలవులు రావడంతోపాటు నగర జీవులు.. వారి వారి స్వస్థలాలకు పయనమయ్యారు. మరోవైపు నవరాత్రుల్లో ప్రధాన పండగలు దుర్గాష్టమి, నవమి, దశమిలు గురువారం నుంచి ప్రారంభమవుతున్నాయి.దీంతో బుధవారమే హైదారబాద్ నుంచి తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాలకు ప్రజలు పయనమయ్యారు. దాంతో రైళ్లు, బస్సులన్నీ ప్రయాణికులతో కిక్కిరిసిపోయాయి. ఇక హైదరాబాద్ నగరం నుంచి వెళ్లే ప్రయాణికుల కోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడుపుతుంది. అలాగే దక్షిణ మధ్య రైల్వే సైతం ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసింది.ఇంకోవైపు విజయవాడ, బెంగళూరు, వరంగల్ జాతీయ రహదారిపై ఉన్న టోల్ ప్లాజా వద్ద బస్సులు, ప్రైవేట్ వాహనాలు భారీగా బారులు తీరాయి. మరోవైపు రైళ్లలో, ఆర్టీసీ బస్సుల్లో రిజర్వేషన్లు లేకపోవడంతో ప్రయాణికులు.. ప్రైవేట్ బస్ సర్వీసులను ఆశ్రయిస్తున్నారు. దీనిని ఆసరాగా చేసుకుని ప్రైవేట్ బస్ సర్వీస్ ఆపరేటర్లు టికెట్ రేట్లను భారీగా పెంచేశారు.దీంతో తప్పని సరి పరిస్థితుల్లో ప్రయాణికులు.. ప్రైవేట్ బస్సును ఆశ్రయిస్తున్నారు. మరోపైపు దసరా నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లోని అన్ని పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. ఇవి ఈ నెల 14వ తేదీతో ముగియనున్నాయి. దాంతో నగరాన్ని విడిచి వెళ్లిన వారంతా మంగళ, బుధవారాల్లో మళ్లీ హైదరాబాద్‌కు తిరిగి ప్రయాణం కానున్నారు. దీంతో హైదరాబాద్ నగరంలోని రహదారులు మళ్లీ ప్రయాణికులతో కిక్కిరిసిపోనుంది.మరోవైపు పండగ వేళ.. ఇళ్లకు తాళాలు వేసి అంతా ఊర్లకు వెళ్లపోతున్నారు. ఈ నేపథ్యంలో దొంగలు హల్‌చల్ చేసే అవకాశముంది.

# రాడికల్ విద్యార్థి సంఘానికి నేటికీ 50 ఏండ్లు..

**1974అక్టోబర్ 12 న ఆవిర్భావం..**

**30 ఏండ్ల నిర్భందం 20 ఏండ్ల స్వేచ్ఛ..**

**5 లక్షల మంది విద్యార్థుల పై ప్రభావం.**

ఎందరో అమరులు..
భూమి కోసం భుక్తి కోసం మన దేశ విముక్తి కోసం సాగే ప్రతి పోరులోన సహసులై పోరాడిన విద్యార్థి వీరులారా, సూరులారా..కోట్లాది శ్రమ జీవులది, అందుకోండి
లాల్ సలాం..”
ఈ బానిస చదువులకు బందీ అవుదావా? లేక..
విముక్తి పోరాటంలో వీరుడావు అవదువా..
విద్యార్థి.. ఓ ..విద్యార్థి....

ఈ పాటలు వింటే వెంటనే మనకు గుర్తుకు వచ్చేది రాడికల్ విద్యార్థి సంఘం, ఈ సంఘం ఆవిర్భవించింది (1974 అక్టోబర్ 12 ) నేటికీ 50 వసంతాలైనా స్వేచ్ఛను అనుభవించింది మాత్రం కేవలం 20 ఏండ్లు.పి డి ఎస్ యు నుంచి సైందాంతిక విభేదాలతో 1974 లో డ్ ఎస్ ఓ, ఆర్ ఎస్ యు రెండు సంఘాలుగా విడిపోయాయి. అనతి కాలములోనే వరంగల్ రీజినల్ ఇంజినీర్ కాలేజీనీ రాడికల్ ఇంజినీర్ కాలేజీగా మార్చి వేసింది. 1975 ఫిబ్రవరిలో హైదరాబాద్ లో మొదటి మహాసభ జరుపున్నది. కానీ నాలుగు నెలల్లోనే ఎమర్జెన్సీ వచ్చి తీవ్ర నిర్భాంధాన్ని ఎదుర్కొన్నది. అనంతరం 1978లో వరంగల్ లో 2వ మహాసభ జరుపుకున్నది. 1979 ఫిబ్రవరిలో అనంతపూర్ లో 3వ మహాసభ జరుకోగా, 4వ మహాసభ 1981 గుంటూరులో జరిగింది. 1983 తిరుపతిలో ఐదవ మహాసభ జరుపుకోగా 1985లో అఖిల భారత విప్లవ విద్యార్థి సమాఖ్య మహాసభ జరుపు కోవడంతో రాడికల్ మహాసభ జరగలేదు. 1985 89 మధ్య నిర్భందం కారణంగా రహస్యంగా మహాసభ నిర్వహించింది. 1984లో స్వర్గరణయ్యను కొండపల్లి సీతారామయ్య ఆసుపత్రి నుంచి తప్పించడంలో కీలక పాత్ర ఉన్నాది. 1992లో నిషేధానికి ధానికి గురైంది. అతి తక్కువ స్వేచ్ఛ కాలంలోనే అన్ని విశ్వవిద్యాలయాలో, కాలేజీలలో చివరికి హై స్కూల్లో కూడా యూనిట్లు ఏర్పడ్డాయి. 5 లక్షల మంది విద్యార్థులను ప్రభావితం చేసింది. ఎంతో మంది విద్యార్థులు నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణ త్యాగం చేయగా, మరికొందరు మధ్యలో వెనుకకు తిరిగి వచ్చేసారు. ఇంకా ఎందరో ఉద్యమంలో ఉన్నట్లు తెలుస్తుంది. సంఘం ఆవిర్భవించినా వెంటనే పెద్దపెల్లి, జమ్మికుంట, సుల్తానాబాద్ లో సభలు




సూరపనేని జనార్ధన్ రావు
(24.8.1950 – 25.7.1975)

నిర్వహించింది. మద్రాస్ లో జాతుల సమస్యమీద పెద్ద సదస్సు నిర్వహించింది వరంగల్, గుంటూరు, తిరుపతిలో గట్టి పట్టు సాధించింది. దేశ వ్యాప్తంగా విస్తరించింది. రాడికల్ మార్చ్ పేరిట పత్రికను సైతం కూడా నడిపింది.

వరంగల్ ఆర్ ఈ సి లో పట్టు

వరంగల్ లో సి కె ఏం, ఆర్ట్స్ కాలేజి, ఆర్ ఈ సి లో గట్టు పట్టు సాధించింది. చివరికి ఆర్ ఈ సి అంటే రాడికల్ ఇంజినీర్ కాలేజిగా మారు పేరుగా మారింది. కొండపల్లి సీత చంద్రశేఖర్, ముచ్చ రవీంద్ర నాథ్, సూరపనేని జనార్ధన్ రావు, గజ్జల గంగారాం, శ్యాం ప్రసాద్, చెరుకూరి రాజ్ కుమార్, మెస్ వర్కర్ బండి యాదగిరి, లాంటి నాయకులు ఈ కాలేజీ విద్యార్థులు కావడం ఉద్యమ బాటలో సాగుతు అమరత్వం పొందారు. బయటికి వచ్చిన కేంద్ర కమిటీ నాయకుడు ముక్కు సుబ్బారెడ్డి కూడా ఇక్కడి విద్యార్థి. వీరే కాకుండా నల్ల ఆదిరెడ్డి, పులి అంజన్న, వెంకట రమణ, లింగ మూర్తి, గోపినాథ్, సంతోష్ రెడ్డి, స్వర్ణక్క, పున్నం చెందర్, ప్రహ్లాద్, దామోదర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రామకృష్ణ, అంకం బాబన్న, బాగ్యక్క, ఐలన్న, సాంబశివ రావు, వేణుగోపాల్ లాంటి వారు ఎందరో ఉద్యమాన్ని బలో పెతం చేసారు. వీరిలో కొందరు బయటకు రాగ కొందరు ప్రజా సంఘాలలో పని చేస్తుండగా మరి కొందరు ప్రాణ త్యాగం చేసారు. ఇంకా ఉద్యమంలో ఎందరో ఉన్నారు.

సూరపనేని జనార్ధన్
చుక్కాలాంటి చుక్కల్లో
లక్షలాది చుక్కల్లో




నువ్వు ఏ చుక్కల్లో
ఉన్నా వయ్య సూరపనేని జనార్ధన్”

ఆర్ ఈ సి విద్యర్థి మొదటి సాయుధ గెరిల్లా యోధుడు సూరపనేని జనార్ధన్ రావు, మురళీ మోహన్, ఆనంద రావు, సుధాకర్ ల అమరత్వం కార్మిక, కర్షక, విద్యార్థి ఉద్యమాలు బలోపేతం అయ్యాయి. సూరపనేని కృష్ణ జిల్లా గరికపర్రు గ్రామంలో జన్మించారు. 1975 జులై 24వ తేదిన మెదక్ జిల్లా గిరాయి పల్లి అడవుల్లో ఎన్కౌంటర్ లో మరణించారు. ఏమార్జన్సి సమయంలో జలగం వెంగల రావు ప్రభుత్వ నిరంకుశ పాలనకు బలయ్యారు. వారి మరణంతో ఉద్యమం ఆగలేదు. పైగా ఈ రోజు ఉద్యమం రైతాంగం, సింగరేణి నుంచి ఆబుజ్ మడ్, దేశవ్యాప్తంగా విస్తరించింది.

ఆదిలాబాద్ జిల్లాకు చెందిన గజ్జల గంగారాం ఉద్యమాన్ని విస్తరింప చేసారు. మొత్తానికిరాడికల్ విద్యార్థి సంఘానికి యాబై ఏళ్లు నిన్దాయి..



పోతుల పరంధాం కుమార్
సీనియర్ జర్నలిస్టు
9705346713

NEELAGIRI VARTHA TELUGU DAILY
నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# అత్యాచార సమర్థనా సంస్కృతికి మూలం తృణమూల్




ఆర్.జి.కర్ కేసులో బాధితురాలి కొత్త పేరు తిలోత్తమ. ఆమె ఎదుర్కొన్న ఆటవిక అకృత్యంపై వెల్లువెత్తిన నిరసనల గర్భంలోంచి ఈ కొత్త పేరు పుట్టుకొచ్చింది. ఆ పేరుకు తగ్గట్టుగానే అక్కడి వారందరి లోకెల్లా అత్యుత్తమరాలు. ఈ కేసులో హత్యాచార బాధితురాలికి న్యాయం జరగాలని కోరుతూ చేసిన సంఘీభావ పోరాటాలు ఒక్క బెంగాల్‌ను మాత్రమే కాక దేశాన్నే కదిలించివేశాయి. అనేక ప్రాంతాలలో పౌర సమాజం వీధుల్లోకి వచ్చింది. పశ్చిమ బెంగాల్ జూనియర్ డాక్టర్ల సంఘం, వైద్యుల ఉమ్మడి వేదిక ఈ పోరాటానికి అగ్రభాగాన నిలిచాయి. వామపక్ష ప్రజా సంఘాలు న్యాయం కోసం నిరంతరం శాంతియుతంగా తిరుగులేని నిబద్ధతను ప్రదర్శిస్తున్నాయి. వామపక్షానికి ఉన్న బలమైన మద్దతు వల్ల నిరసన స్వరాలు పట్టణాలు మొదలుకొని రాష్ట్ర వ్యాప్తంగా మారు మూల పల్లెల దాకా ప్రతిధ్వనించాయి. సంఘీభావంగా జనం వేలాదిగా తరలి వచ్చారు. వాస్తవానికి నిరసనల స్వరాలు రోజురోజుకు మరింత శక్తివంతంగా వినిపిస్తున్నాయి. నిరసనలను చాలా ప్రమాదకరమైనవిగా చిత్రించిన టిఎంసి ప్రభుత్వం వెనక్కి తగ్గి, కొన్ని డిమాండ్లను అంగీకరించాల్సి వచ్చింది. పోరాటం వివిధ రూపాల్లో కొనసాగుతోంది. వాస్తవానికి, భారతదేశంలో లైంగిక దాడులు, లింగ, కుల ఆధారిత అనాగరిక చర్యల మూలాలు పుట్టుక నుండి మరణం వరకు స్త్రీ, పురుషుల మధ్య ఉన్న అసమానతల్లోనే ఉన్నాయి.

### అత్యాచారాల్ని సమర్థించే సంస్కృతులు

లైంగిక హింసను సమర్థించడం లేక అల్పమైన విషయంగా భావించడం లేదా బుకాయించడాన్ని అత్యాచారాన్ని సమర్థించే సంస్కృతులు అంటాం. అత్యాచార బాధితురాలికి న్యాయం నిరాకరించే వాతావరణాన్ని సృష్టించడమే ఈ అత్యాచారాల సంస్కృతి అసలు ఉద్దేశం. మీడియాను వినియోగించడంతో పాటు అనేక సాధనాల ద్వారా ఈ సంస్కృతులు న్యాయ ప్రక్రియలకు విఘాతం కలిగిస్తాయి. లైంగిక హింసకు పాల్పడిన నేరస్తుడ్ని నిందించడానికి బదులుగా లైంగిక హింసను ఎదుర్కొంటున్న మహిళను బాధ్యురాలిగా చిత్రించేందుకు ప్రయత్నిస్తాయి. భారతదేశంలో నేరస్తుని లేదా బాధితురాలి కుల, మతాల గుర్తింపుకు అనుసంధానం చేయబడిన అదనపు అత్యాచార సంస్కృతుల కోణాలున్నాయి. ఇప్పటికే భారతీయ సమాజంలో ఉనికిలో ఉన్న నిచ్చెనమెట్ల లాంటి అమానుషమైన కుల వ్యవస్థ, మహిళలకు వ్యతిరేకంగా ఉన్న మనువాద భావజాలాలు, సంస్కృతులు ఇలాంటి అత్యాచార సంస్కృతులకు మరింత ఊతమిస్తున్నాయి. ముస్లిం మహిళల్ని లక్ష్యంగా చేసుకున్న మతోన్మాద అధిక సంఖ్యాక ఆధిపత్యవాదం (కమ్యూనల్ మెజారిటేరియ నిజం), అన్ని వర్గాల మహిళలు ముఖ్యంగా దళిత మహిళలపై ప్రభావం చూపే మనువాద ఆధిపత్య భావజాలాలు మహిళలపై హింసను సమర్థిస్తాయి. బిజెపి పాలనలో ప్రభుత్వ, ప్రభుత్వ సంస్థల అండతో బిజెపి-ఆరెస్సెస్ ఇటువంటి ఆవరణ వ్యవస్థను (ఎకో సిస్టం) ప్రోత్సహిస్తుంది. బిజెపి పాలిత రాష్ట్రాల్లో, హింసకు పాల్పడిన నేరస్తుల్ని, వారి కుల, మతాల గుర్తింపు ఆధారంగా రక్షించేందుకు ప్రభుత్వ అధికారాన్ని వినియోగిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ఇది న్యాయ నిబంధన కాదు, న్యాయ చట్రం కూడా కాదు. కానీ, ఎవరు శిక్షను అనుభవించాలి, ఎవరు స్వేచ్ఛగా తిరగాలి అనేది నిర్ణయించేది నేరస్తుని లేక బాధితురాలి కుల, మతాల గుర్తింపు మాత్రమే. ఇలాంటి కేసుల్లో కులం, జాతికి నేరాలను అనుసంధానం చేసే అవకాశాన్ని అత్యాచార సమర్థన సంస్కృతులు కల్పిస్తాయి.

### ఆర్.జి.కర్ కేసులో వ్యవస్థాగత సమస్యలు

బెంగాల్‌లో ఈ దారుణ అకృత్యం తృణమూల్ కాంగ్రెస్ పాలనలో జరిగింది. ప్రభుత్వం, పౌర వాలంటీర్లుగా పిలువబడే వారి నియామక విధానం, ప్రిన్సిపాల్‌ను రక్షించడంలో ప్రభుత్వ, ఆరోగ్య శాఖామంత్రి పాత్ర, ఈ కేసు లేకుండా చేసే ప్రయత్నంలో ప్రిన్సిపాల్, పోలీసుల పాత్ర, పాలనా వ్యవహారంలో యధేచ్ఛగా అవినీతి, భయంకర నేర చరితులకు-అవినీతిలో భాగస్వాములైన వారికి మధ్య సంబంధాలు, ఆసుపత్రి సెమినార్ గదితో పాటు అన్ని గదుల్లోకి పౌర వాలంటీర్ ప్రవేశానికి అవకాశం కల్పించిన బంధానికి సంబంధించిన ప్రశ్నలు, ఆసుపత్రిలో వైద్యాధికారులు, శ్రామిక మహిళల రక్షణలో లోపం లాంటివి ప్రధానమైన అంశాలుగా ఉన్నాయి. అయితే ఒక వ్యక్తి చేసిన నేరానికి మించిన సమస్యలివి. ప్రభుత్వం, పోలీస్, ప్రభుత్వ విధానాలతో ఈ కేసు ముడివడి ఉంది కాబట్టి ఇది వ్యవస్థాగత సమస్యే.

### అత్యాచార సంస్కృతుల విస్తరణ

ఒక మహిళా ఎంపీ తప్పుడు వార్తల్ని ఖండించే పేరుతో బాధితురాలి పోస్ట్‌మార్టం రిపోర్ట్‌లో వున్న వివరాలు చెప్పడం సిగ్గుచేటు. ప్రైవేట్ అవయవాల బరువు, కనుగొనబడిన లేక కనుగొనబడని వీర్యం వివరాలను చర్చించడానికి, అది గ్యాంగ్ రేప్ అనే అభియోగాలను కొట్టిపారేసే బాధ్యత ఆమె తీసుకున్నారు.

NEELAGIRI VARTHA TELUGU DAILY
నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# ఒక్క పూటలోనే ఆనందం ఆవిరి



## సెన్సెక్స్ 167 పాయింట్ల పతనం

**ముంబయి :**

వరుస నష్టాల నుంచి ఉపశమనం లభించిందని భావించిన ఇన్వెస్టర్ల ఆనందం ఒక్క పూటలోనే ఆవిరయ్యింది. ఆరు సెషన్లలో భారీ నష్టాలను చవి చూసిన మార్కెట్లు.. మంగళవారం రాణించగా.. బుధవారం తిరిగి ప్రతికూలతను ఎదుర్కొన్నాయి. పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ భయాలకు తోడు ఆర్‌బిఐ కూడా కీలక వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగించాలని నిర్ణయించడం ఇన్వెస్టర్ల విశ్వాసాన్ని దెబ్బతీసింది. మార్కెట్లు ఉదయం లాభాల్లోనే సాగినప్పటికీ.. చివరి గంటలో అమ్మకాలు ఊపందుకున్నాయి. దీంతో బిఎస్ఇ సెన్సెక్స్ 167 పాయింట్లు కోల్పోయి 81,467కు పరిమితమయ్యింది. ఇంట్రాడేలో 82,319 గరిష్టాన్ని తాకిన సూచీ.. మరో దశలో 250 పాయింట్లు పైగా నష్టపోయింది. నిఫ్టీ 31 పాయింట్ల నష్టంతో 24,981 వద్ద ముగిసింది. సెన్సెక్స్-30లో ఐటిసి, నెస్లే ఇండియా, రిలయన్స్, హిందుస్థాన్ యూనిలీవర్, ఎల్అండ్‌టి షేర్లు అధికంగా నష్టపోయిన వాటిలో టాప్‌లో ఉండగా.. టాటా మోటార్స్, టెక్ మహీంద్రా, మారుతీ సుజుకీ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బజాజ్ ఫైనాన్స్ షేర్లు లాభపడిన వాటిలో ముందు వరుసలో ఉన్నాయి. రిలయన్స్ ఇండిస్ట్రీస్ 1.65 శాతం నష్టపోయింది. నిఫ్టీ 50లో 31 స్టాక్స్ రాణించాయి. బాంకింగ్, ఎఫ్ఎంసిజి రంగాలు నష్టాలను చవి చూశాయి. రియాల్టీ 2.15 శాతం, ఫార్మా 2.04 శాతం, ఆటోమొబైల్ 0.82 శాతం చొప్పున రాణించాయి.

## టిసిఎస్‌కు రూ.11,909 కోట్ల లాభాలు




**ముంబయి :**

దిగ్గజ ఐటి కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) నికర లాభాలు పెరిగాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జులై నుంచి సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో 5 శాతం వృద్ధితో రూ.11,909 రకోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.11,342 కోట్ల లాభాలు ప్రకటించింది. ప్రతీ ఈక్విటీ షేర్‌పై రెండో మధ్యంతర డివిడెండ్ కింద రూ.10 చెల్లించడానికి సంస్థ బోర్డు ఆమోదం తెలిపింది. అక్టోబర్ 18ని రికార్డ్ తేదీగా తీసుకోగా.. నవంబర్ 5న చెల్లింపులు చేయనుంది. గడిచిన త్రైమాసికంలో కొత్తగా 5,726 మంది ఉద్యోగులను తీసుకుంది. దీంతో మొత్తం ఉద్యోగుల సంఖ్య 6,12,724కు చేరింది.

## మార్కెట్లకు లాభాలు

**ముంబయి :**

కొనుగోళ్ల మద్దతుతో గురువారం దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 144 పాయింట్లు పెరిగి 81,611కు చేరింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 16.50 పాయింట్ల లాభంతో 24,998 వద్ద ముగిసింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, కొటాక్ మహీంద్రా బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్ సూచీలు ప్రధాన మద్దతును అందించాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ ముమ్ముందు వడ్డీ రేట్లను తగ్గించనుందన్న అంచనాల్లో అసియన్ మార్కెట్లు సానుకూలంగా ట్రేడింగ్ అయ్యాయి. సెన్సెక్స్-30లో కొటాక్ మహీంద్రా బ్యాంక్, జెఎస్‌డబ్ల్యు స్టీల్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, ఇండుస్‌ఇండ్ బ్యాంక్, పవర్ గ్రిడ్ సూచీలు అధికంగా లాభపడిన వాటిలో ముందు వరుసలో ఉన్నాయి. మరోవైపు టెక్ మహీంద్రా, సన్ ఫార్మా, ఇన్ఫోసిస్, టాటా మోటార్స్ షేర్లు అధికంగా నష్టపోయిన వాటిలో ఉన్నాయి.



## ఏలూరుకు విస్తరించిన జెఎం ఫైనాన్సీయల్

**బిజినెస్ బ్యూరో :**

విత్త సేవల సంస్థ జెఎం ఫైనాన్సీయల్ ఏలూరుకు విస్తరించింది. ఇక్కడి పవర్‌పేట్ ప్రాంతంలో తన కొత్త శాఖను ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది. దీంతో రాష్ట్రంలో 10 శాఖలకు పెంచుకున్నట్లు పేర్కొంది. దేశంలో ఇది తమకు 121వ శాఖ అని తెలిపింది. ఈ వ్యూహాత్మక విస్తరణ దక్షిణాదిలో కంపెనీ కార్యకలాపాలను మరింత బలపరుస్తుందని జెఎం ఫైనాన్సీయల్ హెూంయ లోన్స్ లిమిటెడ్ ఎండి, సిఇఒ మనీష్ సేథ్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో సరసమైన వడ్డీ రేట్లతో గృహ రుణాల డిమాండ్‌ను తీర్చడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.



## రేతన్ టిఎంటి లాభాల్లో 233 శాతం వృద్ధి

Rhetan TMT
SYMBOL OF STRENGTH

**హైదరాబాద్ :**

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన రెండో త్రైమాసికం (క్యూ2)లో బిఎస్ఇ ఎస్ఎంఇ వేదికలోని రేతన్ టిఎంటి లిమిటెడ్ నికర లాభాలు 233 శాతం పెరిగి రూ.2.27 కోట్లుగా నమోదయినట్లు తెలిపింది. ఇదే సమయంలో కంపెనీ రెవెన్యూ 52.77 శాతం తగ్గి రూ.4.94 కోట్లుగా చోటు చేసుకుందని పేర్కొంది. కంపెనీ వ్యయం 74.84 శాతం తగ్గి రూ.2.46 కోట్లుగా ఉందని తెలిపింది.

## ఆల్‌కార్గో గతి ధరల పెంపు

**ముంబయి :**

ఉత్పత్తులు, సరుకు రవాణ సప్లయి చెయిన్ మేనేజ్‌మెంట్ సంస్థ ఆల్‌కార్గో గతి లిమిటెడ్ (ఇంతక్రితం గతి) తన ఎక్స్‌ప్రెస్ డిస్ట్రిబ్యూషన్ సేవల ధరలను పెంచుతున్నట్లు ప్రకటించింది. పెంచిన ధరలు 2025 జనవరి 1వ తేది నుంచి అమల్లోకి వస్తాయని తెలిపింది. సగటు సాధారణ ధర పెరుగుదల (జిపిఐ) 10.2 శాతంగా ఉంటుందని వెల్లడించింది. గతిని 2019లో ఆల్‌కార్గో లాజిస్టిక్స్ కొనుగోలు చేసిన తర్వాత చేస్తున్న మొదటి ధరల సవరణ అని పేర్కొంది. ద్రవ్యోల్బణం, నియంత్రణ, భద్రతా చర్యలకు సంబంధించిన పరిపాలనా వ్యయాలను పరిగణనలోకి తీసుకుని పెంపును చేపట్టినట్లు ఆ కంపెనీ డిప్యూటీ ఎండి కేతన్ కులకర్ణి తెలిపారు.

allcargo GATI

## చంద్రబాబు డెడికేషన్, పవన్ డిక్లరేషన్‌లపై హర్షం..!

**ఆలయాల్లో అర్చకులకే ప్రాధాన్యత..**

**కూటమి ప్రభుత్వ జీవో.223 పై ఒకపక్క హర్షం, మరోపక్క అనుమానం..?**

**దేవాదాయ శాఖ ఈవోలు,ఏసీలు,డీసీలు, కమిషనర్ తో సహా..!**

**దేవాలయ అర్చకుల పై ఆగమ సాంప్రదాయాల పై నియంతృత్వ పాలన..?**

**దేవాదాయ శాఖను ప్రక్షాళన చేసే వరకు అర్చకులకు, భక్తులకు అనుమానాలే,అవమానాలే..!**

**గత ప్రభుత్వంలో పనిచేసిన ఎండోమెంట్ కమిషనర్‌ని ఇంతవరకు తొలగించలేదు..?**

**అధికారులుగా తప్పుడు దృవీకరణ పత్రాలతో ప్రమోషన్లు..!**

**దేవాదాయ శాఖలో పనిచేస్తున్న అన్య మతస్తుల్ని తక్షణమే తొలగించాలి : సిరిపురపు శ్రీధర్ శర్మ**

బ్యూరో ఇంచార్జ్ (కంచర్ల నాగేశ్వరరావు): నీలగిరి వార్త

దేవాదాయ శాఖను ప్రక్షాళన చేసే వరకు అర్చకులకు,భక్తులకు అనుమానాలే,అవమానాలే అంటూ గుంటూరు బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు సిరిపురపు శ్రీధర్ శర్మ పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న దేవాలయాల అర్చకులకు ఆగమ సాంప్రదాయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కూటమి ప్రభుత్వం జీవో.223 జారీ చేయడం పట్ల రాష్ట్రంలో ఉన్న అర్చకులు,బ్రాహ్మణ సంఘాలు,భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని,అయినా కానీ ఈ జీవో అమలుపరిచే విధానంలో దేవాదాయ శాఖ అధికారులు అర్చకులకు ఏ మాత్రం సహకరించరిమోనని అనేక అనుమానాలు శ్రీధర్ వ్యక్తం చేశారు.ఎందువల్ల అంటే ఇంతకాలం దేవాలయాలపై, అర్చకులపై పూర్తిస్థాయి



పెత్తనాన్ని,నియంతృత్వ వైఖరిని దేవాలయంలో పనిచేసే స్వీపర్ దగ్గర నుంచి ఈవో,అసిస్టెంట్ కమిషనర్,డిప్యూటీ కమిషనర్ మరియు కమిషనర్ వరకు నియంతృత్వం చేసేవారని, ఇప్పటికిప్పుడు ఈ జీవో ద్వారా దేవాలయ ఆగమ సాంప్రదాయాల,ఆచారాల పరిరక్షణ అనేది అర్చకులకు అప్పజెప్పడం దేవాదాయ శాఖలో అధికారులకు మింగుడు పడని అంశమని అందువల్లే తాము దీని పై అనుమాన వ్యక్తం చేస్తున్నట్లు శ్రీధర్ తెలిపారు. గతంలో దేవాలయ ఈవోలు ఆగమ సంకరాలు చేపడుతున్న సరే అర్చకుడు వాటిని ఆపలేక, ఎదురు తిరగలేక,ఎవరికీ చెప్పుకోలేని స్థితిలో దేవుడు దగ్గర భాదతో మొరపెట్టుకునేవాడని, అంతలా అర్చకుడిని దేవాదాయ శాఖ అధికారులు భయపెట్టేవారని అందువల్లే అర్చకుడు యొక్క వారసులు వచ్చే తరానికి దేవాలయాల్లో లేకుండా చేయటంలో దేవదాయ శాఖ అధికారులు కీలకపాత్ర వహించారని, ఇప్పుడు దేవాలయంపై పెత్తనం తమ చేతుల్లోంచి పోతున్నప్పుడు వాళ్లు ఈ శాఖలో వివిధ రకాల కుట్రలు కూడా పన్నుతారని, దీన్ని ప్రభుత్వం ఎలా అరికడుతుందో,అధిగమిస్తుందో అని శ్రీధర్ అనుమానం వ్యక్తం చేశారు.ఇప్పుడు సనాతన ధర్మ%శీ% పేరుతో దేవాలయాలకు అర్చకులకు,అనుకూలంగా ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ తిరుమలలో వారాహి డిక్లరేషన్ ఇస్తే, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన ప్రభుత్వం ద్వారా డెడికేషన్ జిఓ అందజేశారని, ఈ జీవోను తాము స్వాగతిస్తున్నట్లు శ్రీధర్ తెలియజేశారు.ఈ జీవోతో పాటు దేవాదాయ శాఖలో ఉన్న అన్యమతస్తుల్ని తొలగించి వేరే శాఖలోకి బదిలీ చేసే విధంగా ఒక ప్రత్యేక జీవో ప్రభుత్వం జారీ చేస్తేనే మన రాష్ట్రంలో దేవాలయ,అర్చక వ్యవస్థ బ్రతికి ఉంటుందని, లేనిపక్షంలో దేవాలయాల్లో ఈవోలు ఆధ్వర్యంలో ఆగమ సంకరాలు జరిగి అనేక అపచారాలతో దేవాలయ వ్యవస్థ కుంటుపడుతుందని,అందువల్ల దేవాదాయ, ధర్మాదాయ శాఖలో తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో పనిచేస్తున్న అన్యమతస్తులను తొలగించాలని శ్రీ చాలామంది ఈ శాఖలో తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో ఈవోలు ఏసీలు, బీసీలు ఇన్స్పెక్టర్లుగా ప్రమోషన్లు పొంది ఉన్నారని దీనిపైన ప్రభుత్వం విచారణ చేయాలని దేవాదాయ శాఖ కు చెందాల్సిన సొమ్మును వేలం పాటల పేర్లతో సగం పైగా నొక్కేస్తున్నారని,గత జగన్ ప్రభుత్వంలో దేవాదాయ శాఖ భూములను ఈ పై అధికారులే వైసిపి పార్టీ నాయకులకు అన్యాక్రాంతం చేశారని,దానిద్వారా కోట్ల రూపాయల లబ్ధి పొందారని దీని పైన ప్రభుత్వం ఉన్నత స్థాయి విచారణ చేయాలని శ్రీధర్ డిమాండ్ చేశారు. ప్రస్తుత ఎండోమెంట్ కమిషనర్ సత్యనారాయణ గత జగన్ ప్రభుత్వంలో ఇదే శాఖలో ఎన్నో అరాచకాలు,అక్రమాలు చేశారని,ఆయన ఇప్పటికీ కూటమి ప్రభుత్వం ఎందుకు కమిషనర్ గా కొనసాగిస్తుందని శ్రీధర్ ప్రశ్నించారు. ట్రాన్స్ఫర్ ల పేరుతో లక్షల రూపాయలు దోచుకున్నారని,ఇటువంటి వ్యక్తులు ప్రభుత్వంలో కొనసాగితే ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చే అవకాశాలు ఉన్నాయని శ్రీధర్ అభిప్రాయపడ్డారు.చంద్రబాబు ప్రభుత్వం ఇచ్చిన జీవో వల్ల అర్చకులకు దేవాలయ వ్యవస్థకు ఎంతో మేలు చేకూరుతుందని దానివల్ల ఆగమ శాస్త్రాలకు అనుగుణంగా దేవాలయ నిర్వహణ జరుగుతుందని, ఇప్పటివరకు ఆగమ సంకరాలతో వ్యవస్థను దేవాదాయ శాఖ అధికారులు సర్వనాశనం చేశారని,ఆగమాలు,శాస్త్రాలు,వేదాలు ఏమాత్రం తెలియని దేవాదాయ శాఖ అధికారులు,సిబ్బంది దేవాలయాల పై,అర్చకుల పై పెత్తనం,నియంతృత్వం చేయకుండా దేశంలో తొలిసారిగా జీవో.232 విడుదల చేసినది ఆంధ్రప్రదేశ్లో అడ్డుకట్ట వేసింది చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వమేనని రాష్ట్రంలో ఉన్న అర్చక బ్రాహ్మణ సమాజం హర్షం వ్యక్తం చేశారు,వేద పండితులు, ఘనాపాటిలు,పీఠాధిపతులతో చర్చించి వారి సలహాలు సూచనలతో ఈ జీవొని పూర్తిస్థాయిలో అమలయ్యేలాగా ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలని,లేనిపక్షంలో దేవాదాయ శాఖ అధికారులు గతంలో మాదిరి దేవాలయ వ్యవస్థను రెస్టు పట్టించి ప్రభుత్వాన్ని మాయ చేసే పరిస్థితి ఉంటుందని శ్రీధర్ ఆందోళన వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,లోకేష్ గతప్ప ప్రతిపక్షంలో ఇచ్చిన హామీల మేరకు అర్చకులకు 15,000 రూ.లు జీతాల పెంపు,ధూపదీప నైవేద్యాల క్రింద 10,000 రూ.లు సమకూర్చటం, తదితర అంశాల పై శ్రీధర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎండపల్లి శబరి,వడ్డమాను ప్రసాద్,చిలుమూరు ఫణి,వంగవీటి చైతన్య, కూరపాటి కిషోర్ శర్మ తదితరులు పాల్గొన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి రాష్ట్రంలో ఉన్న దేవాలయాలను రాజకీయ పునరావాస కేంద్రాలుగా చేయకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవలంటూ శ్రీధర్ ప్రభుత్వాన్ని కోరారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల ఆశలపై నీళ్లు?

**దసరాకు కూడా మొండిచేయి చూపిన సర్కారు**

**అనుకున్నదొకటి అయింది మరొకటి అన్న చందంగా పరిస్థితి**

**డీఏలకు మోక్షమెప్పుడో తెలియక ఆందోళన?**

**ఎన్నికల మేనిఫెస్టో హామీలకు మంగళం**

**నైరాశ్యంలో ఎంప్లాయీస్, పెన్షనర్లు**

**ప్రభుత్వ పనితీరుపై తీవ్ర అసంతృప్తి**

**ఉద్యమ కార్యాచరణ వైపు ఉద్యోగ సంఘాల అడుగులు**

తెలంగాణ బ్యూరో ఛీఫ్





ఏరు దాటాక తెప్ప తగలేసినట్టు అన్న సామెత కాంగ్రెస్ ప్రభుత్వానికి సరిగ్గా సరిపోతుంది. అధికారంలోకి వచ్చేందుకు ఎన్నికల ముందు అడ్డగోలు హామీలు ఇచ్చి ఇప్పుడు ఒక్కో వర్గానికి మొండిచేయి చూపుతున్నది. తాము ఉద్యోగుల సంక్షేమంపై ప్రధాన దృష్టి పెడుతామంటూ ఊదరగొట్టడమే కాదు, ఏకంగా మేనిఫెస్టోలో ప్రకటించి, గద్దెనెక్కిన తర్వాత ఆ మాటను మరిచింది. పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలను అధికారం చేపట్టిన వెంటనే చెల్లిస్తామని చెప్పి, ప్రస్తుతం ఆ సంఖ్య ఐదు డీఏలకు చేరినా చూసీచూడనట్టు వ్యవహరిస్తున్న నేపథ్యం.

## అనేక సమస్యలపై స్పందించకుండా దాటవేత ధోరణి

ఇదొక్కటే కాదు, ఉద్యోగులకు చెందిన అనేక సమస్యలపై స్పందించకుండా దాటవేత ధోరణి అవలంభిస్తు ండగా ఈ దసరాకైనా డీఏలు ఇస్తారని ఆశించిన ఉద్యోగులకు నిరాశే ఎదురైంది. ఫలితంగా ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తుండగా, ఆయా ఉద్యోగ సంఘాలు భవిష్యత్ కార్యాచరణ వైపు అడుగులు వేస్తున్నాయి.ఉద్యోగ, ఉపాధ్యాయుల సంక్షేమానికి పెద్దపీట వేస్తామని ఆనాడు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించింది. ప్రధానంగా పెడింగ్‌లో ఉన్న మూడు డీఏలను అధికారంలోకి వచ్చిన వెంటనే చెల్లిస్తామని హామీ ఇచ్చింది. ప్రస్తుతం ఉన్న సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓల్డ్ పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని చెప్పింది. ప్రభుత్వోద్యోగులకు, పెన్షనర్లకు ఇచ్చే డీఏలను సకాలంలో ప్రకటించి బకాయిలను నేరుగా ఉద్యోగులకు ఇస్తామని కూడా స్పష్టం చేసింది. ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే కొత్త పీఆర్సీని ప్రకటించి ఆరు నెలల్లోగా సిఫారసుల అమలు చేస్తామని గొప్పలు చెప్పింది. ఉద్యోగుల కంట్రిబ్యూషన్‌తో అన్ని రకాల జబ్బులకు అన్ని దవాఖానల్లో వైద్యం అందించేలా హెల్త్ కార్డు జారీ చేస్తామన్నది. వీటితోపాటు అనేక హామీల వర్షం కురిపించింది. కానీ, గద్దెనెక్కగానే అవన్నీ మరిచిపోయినట్టు కనిపిస్తున్నది.

## కాంగ్రెస్ హామీలను నమ్మిఆశ పడి గోస పడుతూ!

కాంగ్రెస్ హామీలను నమ్మిన ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లంతా ఆనాడు ఒక్కటై మద్దతు ప్రకటించారు. పద కొండు నెలల క్రితం ఆ పార్టీ అధికారంలోకి రాగా, ఇక తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశించారు. నేడో, రేపో తమను చర్చలకు పిలుస్తుందనే ఆశతో ఉద్యోగ సంఘాల నాయకులు వేచి చూశారు. అయితే, అనుకున్నదొకటి అయింది మరోకటి అన్నట్టు మారింది పరిస్థితి. కొత్త హామీలు దేవుడెరుగు.. మేనిఫెస్టోలో పొందుపర్చిన హామీలు కూడా అమలు చేయడంలో ప్రస్తుత ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చూపుతుండడంతో ఆందోళన మొదలైంది. కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు ఆశ పడి తాము మోసపోయామన్న అభిప్రాయాలను ప్రస్తుతం ఉద్యోగులు వ్యక్తం చేస్తున్నారు. అంతేకాదు, కొంత మంది బాహాటంగానే విమర్శిస్తున్నారు. సోషల్ మీడియా వేదికగానూ ఎండగడుతున్నారు. పార్లమెంట్ ఎన్నికలు ముగిసి పాలన గాడిలో పడ్డది, ఇక తమ సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి సారిస్తుందనుకుంటే, కనీసం పెండింగ్ డీఏలు కూడా చెల్లించకుండా పదకొండు నెలల నుంచి సతాయిస్తున్నదని విమర్శిస్తున్నారు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ విడుదల చేసిన రెండు డీఏలు కూడా చెల్లించేందుకు సుముఖత వ్యక్తం చేయకపోవడంపైనా నిరసన పెల్లుబికుతున్నది. దసరాకు చెల్లించేందుకు సిద్ధమవుతున్నట్టు అనధికారిక సమాచారం రావడంతో విజయదశిమి బొనాంజా ఖాయమనే ధీమా ఉద్యోగులు, పెన్షనర్లలో వ్యక్తమైంది. మరొక రోజులో దసరా పండుగ కూడా దాటిపోనుండగా, డీఏల విడుదలపై ఆరా తీస్తే.. ప్రభుత్వ పరిస్థితి మీరే చూస్తున్నారుగా అంటూ అధికార నేతలు తమపై వ్యంగ్య ధోరణి ప్రదర్శిస్తున్నారని ఉద్యోగ, పెన్షనర్ల సంఘాల ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఉద్యోగులు ఇచ్చిన అల్టిమేటాన్ని సైతం పట్టించుకోకుండా ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని విమర్శిస్తున్నారు. దీంతో దసరా అనంతరం ఉద్యమ కార్యాచరణ వెల్లడిస్తామని టీఎన్జీవోల సంఘం రాష్ట్ర నాయకులు ఇప్పటికే ప్రకటించారు. అయినా ప్రభుత్వంలో ఉలుకూ పలుకూ లేకపోవడంపై ఆయా వర్గాల్లో తీవ్ర అసహనం వ్యక్తమవుతున్నది. తమకు వచ్చే

## ఉద్యోగుల సహనాన్ని పరీక్షించద్దు

ఎన్నికలకు ముందు ఉద్యోగులకు ఇచ్చిన హామీల్లో కేవలం ఒకటో తేదీన వేతనం విడుదల చేయడం తప్ప, మిగతావన్నీ పెండింగ్‌లోనే ఉన్నాయి. కొత్త ప్రభుత్వమని ఆరు నెలల దాకా మేనిఫెస్టోలోని హామీలు అడుగలేదు. ఇప్పటివరకు ఐదు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిలో కనీసం మూడింటినైనా చెల్లిస్తే తమ కుటుంబాలు దసరా పండుగను సంతోషంగా జరుపుకొనేవి. కానీ, ప్రభుత్వం తమను పట్టించుకోకపోవడం దారుణం. ఏ ప్రభుత్వమైనా పెండింగ్ సమస్యలపై ఉద్యోగ సంఘాలను పిలిచి, మాట్లాడి పరిష్కరించేవి. ఆలస్యమైనా దసరా



అరకొర పెన్షన్‌తోనే తాము నెలంతా గడుపుతున్నామని, పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏల్లో కనీసం మూడింటిని చెల్లించినా తాము దసరా పండుగ సంతోషంగా జరుపుకొనేవాళ్లమని పెన్షనర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ దసరా పండుగ ఉమ్మడి జిల్లా పరిధిలో 53వేలకు పైగా ఉద్యోగులు, పెన్షనర్ల కుటుంబాల్లో సంతోషం నింపే పరిస్థితి కనపడకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం తమపై కక్షపూరితం గా వ్యవహరిస్తున్నట్టు స్పష్టమవుతున్నదని ఆయా సంఘాలు ప్రతినిధులు వాపోతున్నారు.

కానుకగానైనా తమకు పెండింగ్ డీఏలు చెల్లిస్తుందనే ఆశతో ఉన్నాం. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఇప్పటివరకు ఉద్యోగ సంఘాలకు కనీసం అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వకపోవడం శోచనీయం. దీనిపై



## ఉద్యోగుల ఆశలపై నీళ్లు?

నిజానికి మిగిలిన అంశాలను పక్కన పెడితే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండు నెలల తర్వాత నుంచి మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా డీఏలను వెంటనే చెల్లించాలని ఉపాధ్యాయ, ఉద్యోగ, పెన్షనర్ల సంఘాలు డిమాండ్ చేస్తూ వస్తున్నాయి. అంతేకాదు, హైదరాబాద్‌లాంటి నగరంలో ప్రెస్‌మీట్ పెట్టి తమ నిరసన తెలిపాయి. అక్కడితో ఆగకుండా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితోపాటు కనిపించిన ప్రతి మంత్రికీ విన్నవిస్తూ వచ్చాయి. చాలా సందర్భాల్లో వినతిపత్రాలు సమర్పించాయి. ఈ నేపథ్యంలో మిగిలిన సమస్యల మాట పక్కన పెడితే ఈ దసరాకు కనీసం రెండు డీఏలు చెల్లించే అవకాశాలున్నాయంటూ జరిగిన ప్రచారంతో ఉద్యోగులు ఆశలు పెట్టుకున్నారు. కనీసం ఈ రెండు డీఏలు వచ్చినా మిగిలిన వాటి కోసం పండుగ తర్వాత పోరాటం చేయవచ్చని సంఘాల నాయకులు భావించారు. కానీ, ప్రభుత్వం మాత్రం ఈ దిశగా చర్యలు చేపట్టిన దాఖలాలు లేవు. అంతేకాదు, ఇప్పట్లో డీఏలు ఇచ్చే అవకాశాలు కూడా కనిపించడం లేదు. ఈ విషయంపై ఇప్పటివరకు సర్కారు స్పష్టత ఇవ్వలేదు. నిజానికి ఈ దసరాకు వస్తాయన్న ఆశతో ఎదురుచూసిన ఉద్యోగుల ఆశలపై నీళ్లు చల్లినట్టే కనిపిస్తున్నది. మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలపై ప్రభుత్వం నుంచి స్పష్టత రాకపోవడంతో ఇచ్చిన హామీలు అటకెక్కినట్టేనా? అన్న అనుమానాలు ఉద్యోగుల్లో తలెత్తుతున్నాయి. నిజానికి పండుగ పూట సంతోషంగా గడపాల్సిన వారి మోముల్లో నైరాశ్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నది.

దసరా అనంతరం ఉద్యోగ సంఘాల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో మరోసారి సమావేశమై ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని టీఎన్జీవోల సంఘం నేతల డిమాండ్ చేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విడుదల చేసిన మేనిఫెస్టోలో ఉద్యోగులు, పెన్షనర్లకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం మమ్మల్ని మోసం చేయడమే. ఇచ్చిన మాట నిలుపుకోవడంలో ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందింది. మేనిఫెస్టో చూసి మేమంతా కాంగ్రెస్ వైపు మొగ్గితే, ఏరు దాటినంక తెప్ప తగలేసినట్టు ఉన్నది మా కుటుంబాల పరిస్థితి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం విడుదల చేసిన రెండు డీఏలు కూడా చెల్లించకుండా పదకొండు నెలల నుంచి సతాయించడం దారుణం. అడిగినప్పుడల్లా ఇదిగో, అదిగో అంటూ దాటవేయడమే తప్ప, మాకు రావాల్సిన బకాయిలు చెల్లించాలనే ఆలోచన రాష్ట్ర ప్రభుత్వానికి లేదని స్పష్టమవుతున్నది. సీనియర్ సిటిజన్లకు ఈ ప్రభుత్వ హయాంలో కనీస గౌరవం లేదు. వారి హక్కులను రాష్ట్ర ప్రభుత్వం కాలరాస్తున్నది. అంతంత మాత్రంగానే వస్తున్న పెన్షన్‌తో విశ్రాంత ఉద్యోగుల కుటుంబాలు అనేక ఇక్కట్లు ఎదుర్కొంటున్నాయని పెన్షనర్ ల సంఘనేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

Printed, Published and Owned by GUNTOJU VISHNUMURTHY, Printed at V.M PRINTERS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md) Dist. Rangareddy Telangana, Published at V.M PUBLCATIONS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md), Dist.Rangareddy, Telangana state pin : 501505. Editor : GUNTOJU VISHNUMURTHY, RNI NO. APTEL/31957/2009, cell no.9676549223

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

శనివారం 12-10-2024





## భద్రకాళి దేవి అలంకరణలో భ్రమరాంబికా దేవి భక్తులకు దర్శనం






పెద్ద దోర్నాల అక్టోబర్11.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం వై.చెర్లో పల్లి గ్రామం, మోట్ల మల్లికార్జున పుర మునందు వెలసిన భ్రమరాంబికా దేవి సమేత సిద్ధ మల్లి కార్జున స్వామి దేవస్థానం నందు,దేవీ శరన్న నవ రాత్రుల్లో భాగంగాభద్ర కాళికాదేవి అలం కరణలో భ్రమరాంబికా దేవి భక్తులకు శుక్రవారం దర్శన మిచ్చారు. ఉభయ దాతలు, ఆలయ పూజార అశ్విని కుమార్ వేదమంత్రాలతో, లలిత సహస్రం, ఖడ్గ స్తోత్రములతో, కుంకుమ అర్చనలు, అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్ర మంలో ఉభయ దాతలు ఆలయ కమిటీ, భక్తులు, ప్రజలు పాల్గొనితీర్థ ప్రసాదములను స్వీకరించారు.

## చీఫ్ వీప్‌గా నియమితులైన పట్నం మహేందర్ రెడ్డిని కలిసిన నవాబుపేట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

### చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ పామేనా భీమ్ భారత ఆధ్వర్యంలో సత్కరించిన నవాబుపేట్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం

తెలంగాణ శాసనమండలి చీఫ్ విప్ గా నియమితులైన ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డిని చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ పామేన భీమ్ భారత్ ఆధ్వర్యంలో నవాబుపేట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నవాబుపేట్ కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సామా వెంకట్ రెడ్డి,, సంజీవరెడ్డి, మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గణపురం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో దుర్గాదేవి, ఆయుధ పూజ

### పోలీస్ సిబ్బందికి, జిల్లా ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ నారాయణరెడ్డి



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

వికారాబాద్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో శుక్రవారం పోలీస్ సిబ్బందితో కలిసి ఎస్పీ నారాయణరెడ్డి దుర్గాదేవి నవరాత్రుల్లో భాగంగా ఆయుధాలకు, వాహనాలకు పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి పండుగను జరుపుకోవడం అలనాటి నుంచి వస్తున్న సాంప్రదాయం అన్నారు. చేసే ప్రతి పనిలో జిల్లా ప్రజలకు పోలీస్ అధికారులకు, సిబ్బందికి విజయం చేకూరాలని శాంతి భద్రతల పరిరక్షణలో నేరాలను నియంత్రించడంలో జిల్లా పోలీస్ శాఖ ముందంజలో ఉండాలని ఆకాంక్షించారు. సమాజంలో చెడును పారదోలెందుకు పోలీస్ విభాగం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం జిల్లా ప్రజలకు, పోలీస్ సిబ్బందికి అధికారులకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, ఏ ఆర్ డి ఎస్ పి వీరేష్, ఆర్ ఐ లు, ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## మినిస్టర్ క్వార్టర్స్‌లోని శాసనసభాపతి స్పీకర్ నివాసంలో ఆయుధ పూజలో పాల్గొన్న పామేనా భీమ్ భారత్

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం



తెలంగాణ ప్రభుత్వం మినిస్టర్ క్వార్టర్స్ లోని తెలంగాణ శాసనసభాపతి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నివాసంలో ఆయుధ పూజలో శుక్రవారం చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ పామేనా భీమ్ భారత్ పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర శాసన సభపతి గడ్డం ప్రసాద్ కుమార్ స్వగృహంలో దుర్గాదేవి ఆయుధ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓ ఎస్ డి వెంకటేశం, రఘుపతి రెడ్డి, నవాబుపేట్ మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య, మండల సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పల్లెల్లో బార్లను తలపిస్తున్న బెల్ట్ షాపులు

### గ్రామాలలో ఏరులై పారుతున్న మద్యం
### పట్టించుకోని అధికారులు
### దర్జాగా ఎలాంటి భయం లేకుండా బెల్టు షాపులు
### నడిపిస్తున్న పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు
### తాగిన మైకంలో తల్లిదండ్రులపై భార్యలపై
### విరుచుకుపడుతున్న తాగుబోతులు
### గ్రామాలలో బెల్టు షాపులు నడిపియడంతో
### తప్పుదోవ పడుతున్న యువకులు
### ఉదయం నుండి రాత్రి వరకు నిత్యం తాగుతూ
### గొడవలకు దారితీస్తున్న జనాలు
### వెంటనే గ్రామాలలో అమ్ముతున్న బెల్ట్ షాపుల
### వ్యక్తులను పట్టుకొని కేసులు పెట్టాలి




నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

పల్లెలలో నకిలీ మద్యం ఏరులై పడుతుంది. మద్యం వల్ల పది కాలాలపాటు చల్లగా ఉండే కొన్ని కుటుంబాలు. సర్వనాశనం అవుతున్నాయని ఆయా గ్రామాల్లో మహిళల ఆరోపణ. గ్రామాలలో కూరగాయల అమ్మినట్లుగా మద్యం అమ్మకాలు.. వికారాబాద్ జిల్లా నవాబుపేట మండల పరిధిలోని 32 గ్రామాలలో మూడు పువ్వులు ఆరుకాయలుగా అని చెపుతున్నాయి. పలు గ్రామాలలోకిరాణా షాపుల్లో ప్రతి పల్లెలో రెండు లేదా మూడు కిరాణా షాపులో మద్యం అమ్ముతున్నట్లు అంచనా. మండల కేంద్రంలో రెండు వైన్స్ దుకాణాలు. గ్రామాలలో కిరాణా షాప్ యజమానులకు ప్రత్యేకంగా ఫోన్ చేయడం ద్వారా ద్విచక్ర పైన ఆటోలలో మద్యాన్ని తరలిస్తున్నరు. మండల కేంద్రానికి చుట్టుపక్కల గ్రామాలకు నిత్యం మద్యం సరఫరా చేస్తున్న వైన్స్ యజమానులు. బెల్టు షాపుల్లో మద్యం తాగుతున్న గ్రామస్తులు పిట్టల్లా రాలిపోతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. 14 ఏళ్ల పిల్లవాడు నుంచి పండు ముసలి వరకు మద్యం మత్తులో పడి అనారోగ్యాలా బారిన పడుతున్నారు. ఆయా గ్రామాలలో ఎక్కువ శాతం యువకులు పెద్దలు పీకలదాకా మద్యం సేవించి గొడవలకు దారి తీస్తున్న కుటుంబాలు. మద్యానికి బానిసలైన చాలామంది . యువకులు కాళ్లు చేతులు చల్లబడి 20 ఏళ్లకే ఎక్కువ వయసు వచ్చినటు జుట్టుతో 60 ఏళ్ల ముసలి వారి అవతారం ఎత్తుతున్నారు. మద్యం టీ తాగాక సాయి రోగుల పాడిన పడి ఇప్పటికే చాలా గ్రామాలలో యువకులు మరణించినట్లు. తెలుస్తుంది దీనికి అంతట కారణం. మద్యం అని ఆయా గ్రామ ప్రజలు మహిళలు ఆరోపిస్తున్నారు. సంబంధిత ఎస్సై అధికారులు చూసి చూడనట్లుగా వివరిస్తున్నారు. తాగిన మైకంలో ఆడవాలపై అఘాయిత్యాలకు పాల్ప కాకుండా మరి కొంతమంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.

**గ్రామాలలో బెల్ట్ షాపులు నిర్వహించుకోవడానికి. ఎవరు అనుమతి ఇచ్చారు.?**

వైన్స్ లో విక్రయించకుండా. గ్రామాలలో షాపులకు సరఫరా



చేయాలన్న ప్రభుత్వ అనుమతులు ఏమైనా ఉన్నాయా.? షాపులలో అమ్మడానికి కొంతమందికి ఏమన్నా అనుమతులు ఉన్నాయని గ్రామ ప్రజలకు అనుమానాలు తలచుకున్నాయి. తాగిన మైకంలోఆడవాళ్ళపై అగత్యాలు జరిగిన సంసారాల కూలిపోతున్న ఆత్మహత్య చేసుకుంటున్నాం లేదా.?

అక్రమ మద్యం బెల్ట్ షాపులను నిరోధించాల్సిన ఎక్సైజ్ పోలీసులు అధికారులు పట్టించుకోవడం లేదు. గ్రామాలలో బెల్ట్ షాపులపై కఠిన చర్యలు తీసుకొని మద్యాన్ని విక్రయించకుండా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## యువ భారత్ సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణం కొరకు భూమి పూజ

### వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

వికారాబాద్ జిల్లా పాత కొడంగల్ పరిసర ప్రాంతాలలో యువ భారత్ సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణానికి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిలతో కలిసి శుక్రవారం భూమి పూజ నిర్వహించారు.విద్యావ్యవస్థను మెరుగు పరిచే అసమానతలను రూపుమాపడమే ప్రభుత్వ లక్ష్యమని పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను పటిష్టపరిచేందుకు సమీకృత గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో, అంతర్జాతీయ ప్రమాణాలతో పాఠశాల నిర్మాణాలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అత్యాధునికంగా నిర్మించే సమీకృత గురుకుల పాఠశాలల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు ఒకే ఆవరణలో బోధన చేపట్టడం జరుగుతుందన్నారు. కొడంగల్ లో 20 ఎకరాలలో నిర్మాణాలు చేపట్టి ప్రతి తరగతిలో డిజిటల్ స్మార్ట్ బోర్డులు, కంప్యూటర్ సెంటర్లు, లైబ్రరీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కుల, మత, వర్గ అంతరాలు లేని విద్య అందించాలని, క్రీడలను ప్రోత్సహించేలా క్రికెట్, ఫుట్ బాల్ గ్రౌండ్స్ తో పాటు బాస్కెట్బాల్,



టెన్నిస్ కోర్టులను ఏర్పాటు చేసి విద్యార్థులను విద్యతో పాటు క్రీడలో రాణించేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు అన్నారు.

పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ... చరిత్రలో ఎక్కడ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ నియామకాలు చేపట్టిందన్నారు. తెలంగాణ అభివృద్ధికై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ ప్రత్యేకంగా ఉన్నతాధికారులతో కూడిన విద్య కమిషన్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు వీలుగా వైద్యం విద్యతోపాటు ఉద్యోగ భృతి పొందే విధముగా అవకాశం కల్పించేందుకు సాంకేతిక నైపుణ్యత అభివృద్ధికై శిక్షణ సంస్థలను ఏర్పాటు చేయడం




జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కే నారాయణరెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, ఆర్ అండ్ బి ఎస్ ఇ వసంత నాయక్, ఇ ఇ శ్రీధర్ రెడ్డి, పంచాయతీరాజ్ ఇది ఉమేష్, డీఎస్సీ డబ్ల్యు ఓ మల్లేశం, డి టి డబ్ల్యూ ఓ హనుమంతరావు, డి సి డబ్ల్యూ ఓ ఉపేందర్, తాసిల్దార్ విజయ్, మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్ రెడ్డి, వైస్ చైర్ పర్సన్ ఉషారాణి, కమిషనర్ బలరాం, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సద్దుల బతుకమ్మ సల్లగా చూడు తల్లి



### ప్రకృతికి అందం బతుకమ్మ
### నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ నరసింహారెడ్డి

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్

తెలంగాణ రాష్ట్రంలో అత్యంత సంతోషంగా జరుపుకునే పండుగ బతుకమ్మ పండుగ అని మహిళలు ఎంతో ఆనందంగా కుటుంబాలు సంతోషంగా జరుపుకునే బతుకమ్మ పండుగను ప్రతి గ్రామంలో పూలతో బతుకమ్మను అలంకరించి ఎంతో సంబరాలు చేసుకుంటారని అదేవిధంగా దేవీ నవరాత్రుల సందర్భంగా ప్రతి గ్రామంలో నిత్యం పూజలు నిర్వహిస్తూ బతుకమ్మ పండుగను ఎంతో ఘనంగా జరుపుకునే విధంగా మహిళలు ఆనందంగా ఉంటారని నవాబుపేట్ మండల జనరల్ సెక్రటరీ నరసింహారెడ్డి పేర్కొన్నారు ప్రకృతికి అందం మన బతుకమ్మ సంబరాలు అని అన్నారు. నవాబుపేట్ మండలంలో జరిగిన బతుకమ్మ పండుగలు రకరకాల పువ్వులను తెచ్చి బతుకమ్మను పేర్చి ఆటపాటలతో ఆనందంగా కుటుంబ సభ్యులతో గ్రామ ప్రజలతో గడిపి బతుకమ్మ పండుగను ఎంతో ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని గ్రామంలో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో షష్యశ్యామలంగా మేలుకోవాలని దసరా పండుగను ఎంతో ఆనందంగా ప్రతి కుటుంబం జరుపుకునే విధంగా ఆ దేవుడు కుటుంబాలను ఆశీర్వదించాలని పేర్కొన్నారు సందర్భంగా ఆయన కుటుంబంతో బతుకమ్మ పండుగను ఎంతో సంతోషంగా జరుపుకోవాలని పేర్కొన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమ కళాకారుల కార్యవర్గం శుభాకాంక్షలు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

తెలంగాణ ఉద్యమ కళాకారుల రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యవర్గం ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర కళాకారుల కన్వీనర్ యెల్ల పోశెట్టి అధ్యక్షతన రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమ కళాకారులకు కళాకారిణి లకు ఉద్యమ సమయంలో ఎంతో కష్టపడి సాధించుకున్న తెలంగాణ లో కళాకారుల పాత్ర చాలా గొప్పదని తెలిపారు. ముందుగా తెలంగాణ ఆడపడుచులకు ప్రజలకు ఉద్యమ కళాకారులకు బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్య అతిథులుగా సంస్థ న్యాయ సలహాదారు తిరుమల గౌడ్ అధ్యక్షులు కనకయ్య బొడ్డు రాములు కళా సంస్థల సమైక్య జిల్లా అధ్యక్షులు సావనపల్లి శ్రీనివాసు కళాకారులు గౌరవ అధ్యక్షులు బొజ్జ కనకయ్య బొడ్డు రాములు న్యాయ సలహాదారులు తిరుమల్ గౌడ్ అధ్యక్షులు వారాల దేవయ్య ఉపాధ్యక్షులు బొడ్డు నారాయణ బుర్రి శంకరయ్య ఆడెపు ద్వితీయ చందు నాయని సత్తిరెడ్డి తాటికొండ లత ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ సంయుక్త కార్యదర్శి గుమ్మడి రాజేశం గౌడ్ సాంస్కృతిక కార్యదర్శి లక్ష్మీరాజం కోశాధికారి రమేష్ చారి కార్యవర్గ సభ్యులు ముస్తఫా లక్ష్మీరాజ్యం సత్తయ్య పాల్గొని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

## మెదక్ జిల్లా పిఆర్‌టి యు టి ఎస్ మహిళ ఉపాధ్యక్షురాలుగా బూస సంతోష్ కుమారి ఏకగ్రీవ ఎన్నిక

**హర్షం వ్యక్తం చేసిన జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి సుంకరి కృష్ణ, సౌమ్య నాయక్**

నీలగిరి వార్త: మెదక్ జిల్లా ప్రతినిధి:అక్టోబర్ 11:



మెదక్ జిల్లా పి ఆర్ టి యు టి ఎస్.మహిళా విభాగం ఉపాధ్యాక్షరాలిగా హవేలీ ఘనపూర్ మండలం పరిధి లోని ప్రాథమిక పాఠశాల మదుల్వాయిలోని విధులు నిర్వహిస్తున్న బి.సంతోషి కుమారిని ఏకగ్రీవంగా ఎన్ను కోవడం పట్ల హవేలీ ఘనపూర్ మండల అధ్యక్ష ప్రధాన ,కార్యదర్శులు రెడ్డి సుభాష్ రెడ్డి, నరేందర్ రెడ్డీలు హర్షం వ్యక్తం చేశారు.తనపై నమ్మకంతో మహిళా కమిటీలో జిల్లా ఉపాధ్యక్షరా లిగా పదవి ఇచ్చినందుకు ఆమె జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శి. సుంకరి కృష్ణ,సౌమ్య నాయక్‌లకు అలాగే జిల్లా బాధ్యులకు, మండల బాధ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఉపాధ్యాయ సమ స్యలపై నిరంతర పోరాటం చేస్తానని సంతోషి కుమారి అన్నారు. అలాగే పి ఆర్ టి యు టి ఎస్. మెదక్ జిల్లా నూతన కమిటీలో హవేలీ ఘనపూర్ ఘనపూర్ మండలంకు చెందిన ఉపాధ్యయులు నందరాం, రఘుబాబు, సంగమేశ్వర్‌లకు స్థానం దక్కడం హర్షించదగ్గ విషయమని మండల అధ్యక్షులు ,ప్రధాన కార్యదర్శిలు శుక్రవారం తెలిపారు.

## విజయానికి చిహ్నంగా దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపిన మెదక్ మాజీ ఎమ్మెల్యే జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మదేవేందర్ రెడ్డి

నీలగిరి వార్త:మెదక్ జిల్లా ప్రతినిధి:అక్టోబర్ 11:



దసరా పండుగ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి మెదక్ జిల్లా ప్రజలకు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు, నాయకులకు కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక జీవన విధానంలో దసరాకు ప్రత్యేక స్థానం ఉన్నదని చెప్పారు. విజయానికి చిహ్నంగా దసరా పండుగను విజయదశమి పేరుతో దేశవ్యాప్తంగా జరుపుకుంటారని తెలిపారు. దసరా రోజున కుటుంబంలోని సభ్యులందరూ ఒకే చోట గుమికూడి సామూహికంగా సంబురాలు జరుపుకోవడం తెలంగాణ సబ్బండ వర్గాల ఐక్యతకు నిదర్శనంగా నిలుస్తుందన్నారు. శమిపూజ చేసి జమ్మి ఆకును బంగారంగా భావించి అలాయ్ బలాయ్ తీసుకోవడం పెద్దల ఆశీర్వాదం తీసుకోవడం శుభసూచకంగా భావించే పాలపిట్టను దర్శించుకోవడం తెలంగాణ ప్రాంతానికి ప్రత్యేకమని అన్నారు.మెదక్ జిల్లా నిత్య విజయాలు కలిగేలా దుర్గామాత కృపాకటాక్షాలు జిల్లా ప్రజలందరిపై ఉండాలని, ప్రజలందరికీ సుఖసంతోషా లను ప్రసాదించాలని దుర్గామాతను ప్రార్థించారు.

## వ్యభిచార నిర్వాహకుడి అరెస్ట్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



వేములవాడ పట్టణంలో అయ్యప్ప కాలనీ ఎదురుగా మెయిన్ రోడ్డు పక్కన ఒక ఇంటిలో వ్యభిచారం నిర్వహిస్తున్నారని పక్కా సమాచారం మేరకు వేములవాడ పట్టణ పోలీసులు ఆ ఇంటి పై రైడ్ చేయగా వెస్ట్ బెంగాల్ కు చెందిన ఒక మహిళ తో మల్లె రత్నయ్య అనే వ్యక్తి అతని ఇంటిలో వ్యభిచారం నిర్వహిస్తూ పట్టుబడ్డాడు. కండోమ్ ప్యాకెట్లు బెడ్ షీట్లు 2000 రూపాయల నగదు సీజ్ చేయడం జరిగింది. రత్నయ్య స్వస్థలం నెల్లూరు జిల్లా కాగా వెస్ట్ బెంగాల్ కు చెందిన మహిళను నెల్లూరు కి రప్పించి అక్కడినుండి నుండి వేములవాడకు రప్పించి ఇక్కడ విటులను రప్పించి డబ్బులు సంపాదిస్తున్నట్టుగా విచారణలో ఒప్పుకోవడం జరిగింది. మహిళను సఖీ సెంటర్ కు తరలించి, వ్యభిచారం నిర్వహిస్తున్న రత్నయ్యపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్ కి తరలించడం జరిగింది.

పవిత్రమైన దేవాలయం ఉన్న వేములవాడ పట్టణంలో ఇట్లాంటి అసాంఘిక కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అవసరమైతే వాళ్లపై పీడీ యాక్ట్ కూడా నమోదు చేయడం జరుగుతుందని, ఎట్టి పరిస్థితిలో ఇట్లాంటి అశ్లీల కార్యక్రమాలను సహించేది లేదని, వేములవాడ పవిత్రతను కాపాడటంలో పట్టణ ప్రజలందరూ ఇలాంటి అశ్లీల కార్యక్రమాలకు సంబంధించిన సమాచారం ఉన్నట్లయితే పోలీసులకు వెంటనే తెలుపగలరని వేములవాడ పట్టణ ఇన్చార్జి సిఐ శ్రీనివాస్ కోరారు.

## దసరా రోజు ముమ్మర డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు

**బహిరంగ ప్రదేశాలలో ఎవరు కూడా మద్యం సేవించకూడదు.**

**మైనర్లకి వాహనాలు ఇవ్వరాదు**

**అధిక శబ్దాలు వచ్చే విధంగా సైలెన్సర్లు పెట్టి వాహనాలు నడపకూడదు.**

**వేములవాడ పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు.**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



వేములవాడ పట్టణ ప్రజలు దసరా పండుగను శాంతి యుత వాతావరణంలో జరుపుకోవాలని పట్టణ పోలీస్ శాఖ తరఫున కోరారు. వాహదారులు అతివేగంగా వాహనాలు నడిపి ప్రమా దాలకు గురి కావద్దని కుటుంబానికి తీరని బాధ ను మిగల్చకూడదని పేర్కొన్నారు పాత నేరస్థుల మీద నిఘా పెంచటం జరిగిందని అన్నారు ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని చట్ట పరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు దసరా పండుగరోజు పోలీస్ పెట్రోలింగ్ డ్రంకెన్ డ్రైవ్ వాహన తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు పట్టణ ప్రజలు శాంతి యుతంగా ఇంటిలోనే దసరా ఉత్సవాలను జరుపుకోని పోలీస్ శాఖకు సహకరించాలని తెలిపారు దసరా చెడు పై మంచి విజయం సాధించిన దానికి గుర్తుగా కుటుంబ సభ్యులందరం కలిసి ఈ దసరా కి ఆయుధపూజ చేసే సమయంలో ఒక ప్రతిజ్ఞ చేద్దాం ట్రాఫిక్ రూల్స్ పాటిద్దాం హెల్మెట్ సీటు బెల్టు పెట్టుకుందాం మద్యం తాగి వాహనం నడపరాదు ఇది ప్రమాదానికి సూచిక. ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## శిథిలావ్యవస్థలో ప్రభుత్వ పశువుల ఆసుపత్రి..

**స్పందించని మండల అధికారులు**

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం





నవాబుపేట్ మండల పరిధిలోని చిట్టికిద్ద గ్రామంలో శిథిల వ్యవస్థలో పశువుల ఆసుపత్రి ఆసుపత్రి పైన వర్షపు నీటితో పిచ్చి దర్శనం ఇస్తున్న సంబంధిత అధికారులు స్పందించకపోవడం ఎంతవరకు సమంజసమని చిట్టిగిద్ద గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. చిట్టిగిద్ద గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండల పరిధిలోని గ్రామంలో పశువుల ఆసుపత్రి ఉన్న ఎప్పుడు కులుతాదో ఎవరికి తెలియని పరిస్థితి నెలకొన్నదని అన్నారు. గోడలు క్రాక్ వచ్చి ఎప్పుడు పడిపోతాయో తెలియని పరిస్థితిలో ఒకవైపు ఉంటే మరోవైపు చెట్ల వేర్లు ఏకంగా బోర్డులోకి చచ్చుకొనిపోయి గోడ పడిపోయే స్థితిలో ఉన్న సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉండటం ఎంతవరకు సరిఅయిందో అధికారులే ఆలోచించాలన్నారు. విద్యుత్ సరఫరా లేక అంధకారంలో పశువుల ఆసుపత్రి ఉన్న నేటి వరకు విద్యుత్ లేకపోవడం ఎంత విడ్డూరం సంబంధిత అధికారులే ఆలోచించాలని తెలిపారు. పశువులకు సేవలందించవలసిన ఆసుపత్రి ఈ విధంగా ఉంటే అందులో సమకూర్చుకున్న మెడిసిన్ పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ప్రమాదం జరిగితే తప్ప పట్టించుకోని అధికారులు ఎందుకు కాలయాపన చేస్తున్నారు అర్థం కావడంలేదని ఆరోపించారు. పశువుల ఆసుపత్రి స్లాబ్ పై భాగంలో చెత్తాచెదారం పేరుకుపోయి ఉండటంవల్ల భారీ వర్షం కురిసినప్పుడు ఆసుపత్రి మొత్తం కురవడం జరుగుతుందన్నారు. కోరడానికి సిద్ధంగా ఉన్న పశువుల ఆసుపత్రి పై అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరించడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలని పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకుని పశువుల ఆసుపత్రి భవనముకు తగిన న్యాయం సమకూర్చాలని కోరారు.

## ఆర్కతల గ్రామంలోగత 6 నెలలుగా అంగన్వాడి సెంటర్ టీచరు ఆయా లేక మూత

**అర్కతల గ్రామ బాలింతలకు చిన్న పిల్లలకు**

**నెలల రెండు లేదా మూడుసార్లు వచ్చి గుడ్లు**

**పాలు ఇవ్వడం జరుగుతుంది**

**పక్కగ్రామానికి చెందిన అంగన్వాడి టీచర్ కు**

**అప్పచిప్పడం ఎంతవరకు సమంజసం**

**అర్కతల అంగన్వాడి సెంటర్ కు వెంటనే టీచర్**

**ను ఆయ ను ప్రభుత్వం ఏర్పాటు చేయాలి**

**అంగన్వాడి టీచర్‌ను వెంటనే వచ్చేటట్లు**

**అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు**

**కోరుతున్నారు**

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబు పేట్ మండలం



వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండల పరిధిలోని ఆర్కతల గ్రామంలో అంగన్వాడీ టీచర్, ఆయా రిటైర్మెంట్ కావడంతో ఆ సెంటర్ మూతపడడం జరుగుతుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... ప్రతి రోజు చిన్న పిల్లలకి బాలింతలకి గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారాన్ని అందించవలసిన అంగన్వాడి సెంటర్లో అంగన్వాడీ టీచర్, ఆయా రిటైర్మెంట్ కావడంతో పౌష్టిక ఆహారాన్ని అందుకోవాల్సిన వారు అందుకోలేకపోతున్నారని పేర్కొన్నారు. నెలలో సుమారు2,3 సార్లు వచ్చి ఒకేసారి గుడ్లు పంపిణీ చేసే వెళతారని గ్రామస్తులు ఆరోపించారు. ప్రతిరోజు అంగన్వాడి సెంటర్లో జరగవలసిన కార్యకలాపాలు జరగకుండా ఒకేరోజు ఇవ్వడం అనేది సరైనది కాదని అన్నారు. ప్రతిరోజు తెరుచుకుని ఉండవలసిన అంగన్వాడి సెంటర్ మూతపడటంతో చిన్న పిల్లలకు ఆటపాటలతో నేర్పవలసిన విద్యాబుద్ధులు కూడా నేర్చుకోలేని స్థితి నేడు నెలకొంది అన్నారు. ప్రతిరోజు అంగన్వాడి సెంటర్ తెరిచే విధంగా, విద్యార్థులకు,గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పౌష్టికాహారమందే విధంగా చూడాలని గ్రామస్తులు కోరారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అర్కతల గ్రామంలోని అంగన్వాడి సెంటర్‌కు తగిన న్యాయం చేకూర్చి ప్రతిరోజు అంగన్వాడి సెంటర్‌కుతగిననన్యాయంసమకూర్చాలని కోరారు.

## సద్దుల బతుకమ్మ పండగ సంబరాల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మొహమ్మద్ షబ్బీర్ అలీ, మున్సిపల్ చైర్ పర్సన్






కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ ఆదేశాల మేరకు, బతుకమ్మ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ, మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బతుకమ్మ వేడుకలను ప్రారంభించారు. బతుకమ్మ కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతు మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందు ప్రియ సందడి చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణలో ప్రతి ఇంట్లో బతుకమ్మ సంబరాలు చేసుకుం టారన్నారు. బొడ్డెమ్మతో మొదలుకొని ఎంగిలిపువ్వు బతుకమ్మ, సద్దుల బతుకమ్మ.. ఇలా దేని ప్రత్యేకత దానిదే ఉందన్నారు. తొమ్మిది రోజుల పాటు అత్యంత వైభవంగా రంగు రంగుల పూలతో ప్రతి అడపడుచు ముందుంటున్నారు. వెయ్యి ఏళ్లుగా బతుకమ్మను ఇక్కడి ప్రజలు తమ ఇంటి దేవతగా పూజిస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో, కామారెడ్డి పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత సేవలో సుభాష్ రెడ్డి దంపతులు





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కామారెడ్డి జిల్లా బిబిపేట మండలం జనగామ గ్రామంలో ఏర్పాటుచేసిన దుర్గాదేవి దేవి మండపం వద్ద శుక్రవారం నాడు ప్రముఖ వ్యాపారవేత్త, దాత ,సంఘ సేవకుడు తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి సతీమణి రజనీ రెడ్డి, కుమారుడు నిహాంత్ రెడ్డి, దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అన్న ప్రసాద వితరణలో పాల్గొన్నారు దేవి నవరాత్రుల సందర్భంగా ఆయన సొంత డబ్బులతో జనగామలో అమ్మవారి మండపం భారీ సెట్టింగ్ వేసి ప్రతిరోజు అంగరంగ వైభవంగా అమ్మవారి ఉత్సవాలు నిర్వహించారు అందులో భాగంగా శుక్రవారం నాడు హెూమం కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ దేవి నవరాత్రులకు కామారెడ్డి నియోజకవర్గంలో ప్రత్యేక స్థానం ఉందన్నారు చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా దసరా పండుగను జరుపుకోవడం దసరా పండుగకు ముందు అమ్మవారి ఉత్సవాలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో ఒక్కరోజు ఒక్కో రూపంలో అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వడం ప్రత్యేకమని సుభాష్ రెడ్డి అన్నారు అమ్మ ఆశీర్వాదంతో కామారెడ్డి జిల్లా ప్రజలందరూ ఆయురా రోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు సుభాష్ రెడ్డి తెలిపారు.

## ఫేమస్ బాక్స్ క్రికెట్ గ్రౌండ్ ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ శ్రీకాంత్





ఎల్లారెడ్డి, నీలగిరి వార్త:

ఎల్లారెడ్డి పట్టణంలో ఫేమస్ బాక్స్ క్రికెట్ గ్రౌండ్ ను మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ ప్రారంభించారు ఎల్లారెడ్డి లో బాక్స్ క్రికెట్ గ్రౌండ్ ఏర్పాటు చేయడం సంతోషకరమని అన్నారు.కార్యక్రమంలో డిఎస్పి శ్రీనివాసులు కౌన్సిలర్ నీలకంఠం, కాంగ్రెస్ నాయకులు విద్యాసాగర్, పోచయ్య ,తిరుపతి, ఇంతియాజ్ నిర్వాహకులు ముజీబ్ ,జలీల్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల్లో నిరంతరం గస్తీ

**దసరా వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి**

**24 గంటలు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు**

**5 బృందాలుగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ఉంటాయని వెల్లడించిన రూరల్ ఎస్ఐ మారుతి**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



దసరా పండుగ వేడుకల ను వేములవాడ రూరల్ మండల ప్రజలు ప్రశాంతంగా వాతావరణంలో జరుపుకోవాలని వేములవాడ రూరల్ ఎస్సై మారుతి పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. వేములవాడ రూరల్ మండలాల్లోని నూకలమర్రి ఫాజుల్ నగర్, వట్టెముల, మర్రిపల్లి,పలు గ్రామాలలో విస్తృతంగా డ్రంక్ %డ% డ్రైవింగ్ నిర్వహిస్తామని తెలిపారు. మద్యం సేవించి వాహనాలను నడుపుతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు మైనర్లకు వానహనాలు ఇవ్వద్దని సూచించారు ప్రజలు సంతోషంగా దసరా వేడుకలు జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగాల కోసం సన్నద్ధం అయ్యో యువత అనవసరంగా గొడవలు పడి కేసుల్లో ఇరుక్కోవద్ద న్నారు. ముఖ్యంగా నేర చరిత కలిగిన వారు రౌడీ షీటర్స్ వేడుకలను ఆసరాగా తీసుకుని ఎలాంటి చర్యలకు పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## మున్సిపల్ పరిధిలోని నాంపల్లి గొల్లపల్లిలో బతుకమ్మ ఉత్సవాలు..

**ప్రజలకు బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలిపిన వాసాల శ్రీనివాస్**






నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ మున్సిపల్ 5వ వార్డు మహాలక్ష్మి వీధి నాంపల్లి గొల్లపల్లి ఇస్లాం నగర్ తెనుగుపల్లి కుర్మపల్లి ఆడపడుచులకు ప్రజలకు బిఆర్ఎస్ కార్యకర్తలకు బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలిపారు తెలంగాణలోని ప్రముఖ పండుగ అయిన బతుకమ్మ పూలతో పేర్చి రంగు రంగుల ముగ్గులు వేసి చిన్న పెద్ద కలిసి ఆటలు పాటలు తో ప్రత్యేక ఆకర్షణ నిలిచారు తెలంగాణ ఆడపడుచులకు ఐదవ వార్డు ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ తరపున సీనియర్ నాయకులు వాసాల శ్రీనివాస్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్టిజం సమస్యతో బాధపడుతున్న చిన్నారికి లయన్స్ చేయూత




శేరిలింగంపల్లి నీలగిరి వార్త

ఆర్టిజం సమస్యతో బాధపడుతున్న చిన్నారి నాగ సహస్రకు లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ హెూప్ రూ 20 వేల నగదు ను శుక్రవారం అందచేయడం జరిగింది. లింగంపల్లి ప్రాంతానికి చెందిన నాగ సురేష్ స్థానికంగా ప్రవేట్ పని చేస్తుంటాడు. సురేష్ దంపతుల చిన్నారి నాగ సహస్ర గత 2 సంవత్స రాలుగా బాధపడుతుంది. చికిత్స లో భాగంగా లయన్స్ క్లబ్ ఆఫ్ హెూప్ వ్యవస్థాపక అధ్యక్షుడు, లయన్స్ క్లబ్ జోన్ చైర్మెన్ కొండ విజయకుమార్ నగదును నాగసురేష్‌కు అందచే యడం జరిగింది. తన కూతురు చికిత్స నిమిత్తం దాతలు సహాయం చేయాలని సురేష్ కోరారు.

## పలు మండపాలలో అమ్మవారిని దర్శించుకున్న చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామెన భీమ్ భరత్





నీలగిరి వార్తా వికారాబాద్ జిల్లా ప్రతినిధి

చేవెళ్ళ నియోజక వర్గం మొయినాబాద్ , చేవెళ్ళ మండలాల కేంద్రం లో పలు మండపాలలో శ్రీ శ్రీ నవ దుర్గా భవాని నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జీ పామెన భీమ్ భరత్ వీరితో పాటుగా పాల్గొన్న మొయినాబాద్ సిఐ, మొయినాబాద్ మండల అధ్యక్షులు మానయ్య , దమర్లపల్లి మాజీ సర్పంచ్ బార్ల యాదయ్య ,చేవెళ్ళ మాజీ సర్పంచ్ శైలజ ఆగి రెడ్డి , పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి మరియు పలువురు సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## చించల్పేట్ గ్రామ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

### గ్రామంలోని ప్రజలంతా దసరా పండుగని సంతోషంగా జరుపుకోవాలి: కాలే చంద్రకాంత్

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం



చించల్పేట్ గ్రామ ప్రజలకు నా తోటి మిత్రులకు అక్కాచెల్లెళ్లకు పెద్దలకు చిన్నలకు ఆడపడుచులకు అందరికీ విజయదశమి శు భాకాంక్షలు తొమ్మిది రోజులుగా నవ రాత్రులులో అందరు పాల్గొని సుఖసంతో షాలతో ఆనందాలతో బతకమ్మ సంబరాలలో సంతోషంగా గడిపిన మా అక్క చెల్లెళ్లకు అన్నదమ్ములకు అందరికీ తెలంగాణలో అత్యంత ముఖ్యమైన పండగ విజయదశమిని మా గ్రామ ప్రజలు ఎంతో ఆనందంగా జరుపుకోవాలని ఆ దేవుడిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఆయన పేర్కొన్నారు అదేవిధంగా గ్రామంలోని అన్నదమ్ములు అక్క చెల్లెలు అందరూ విజయదశమి పండుగను ఎంతో సంతోషంగా జరుపుకోవాలని నా మనస్ఫూర్తిగా ఆ దేవుడిని కోరుకుంటున్న మీ తమ్ముడు కాలే చంద్రకాంత్.

## దుర్గాదేవి ఉత్సవ వేడుకలకు రూ. 20వేలు విరాళం అందజేత



నాంపల్లి నీలగిరి వార్త అక్టోబర్,11:

మండల కేంద్రంలోని స్థానిక శ్రీ మార్కండేయ స్వామి దేవాలయం సన్నిధిలో ఏర్పాటు చేసిన కనక దుర్గమ్మ అమ్మవారు శరన్నవరాత్రి ఉత్సవాలు అం గరంగ వైభవంగా జరుగు తున్నాయి. ఈ సం దర్భంలో భాగంగా జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు గజ్జల శివారెడ్డి అమ్మవారి పూజా కార్యక్ర మాలకు, ఉత్సవ వేడుకలకు రూ.20 వేలు విరాళంగా అం దజేశారు. అమ్మవారికి ప్రతి నిత్యం పూజలు నిర్వహించి, అమ్మ వారి ఆశీర్వాదాలు పొందారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అమ్మవారి భక్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, భక్తులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నవాబు పేట్ మండల నూతన కమిటీ ఎన్నిక



### మండలంలో టిఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకువస్తా

### నన్ను నమ్మి ఇంత పెద్ద పదవిని అప్ప చెప్పినందుకు నా తోటి నాయకులకు ధన్యవాదాలు

### వచ్చే ఎన్నికల్లో మళ్లీ కెసిఆర్ ప్రభుత్వం రావడం ఖాయం

### బి ఆర్ ఎస్ నవాబు పేట్ మండల అధ్యక్షుడు ఏ. దయాకర్ రెడ్డి

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్

వికారాబాద్ జిల్లా నవాబు పేట్ మండల కేంద్రంలో శు క్రవారం బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంలో నూతన కమిటీ నాయకులను నియమించడం జరిగింది. నూతన కమిటీలో నవబుపేట్ మండల అధ్యక్షులుగా ఏ దయాకర్ రెడ్డి, కార్యనిర్వహక అధ్యక్షులు ఘనపురం శాంత్ కుమార్, వడ్ల పురుషోత్తం చారి,ప్రధాన కార్యదర్శి పోలీస్ మహేశ్వర్ రెడ్డి, ఉపాధ్యక్షులు మహమ్మద్ అఫ్సర్ ఖాన్, ఉపాధ్యక్షులు జి దాస్ గౌడ్, కార్యదర్శి పి మహేష్, ఆర్ శేఖర్, ఎస్ విష్ణుకుమార్, అమరేందర్ రెడ్డి, కార్యనిర్వాక కార్యదర్శి బి మాణిక్ రెడ్డి, కోశాధికారి ఎం జగన్ రెడ్డి, ప్రచార కార్యదర్శి బి నరేందర్ రెడ్డి, ఉప కార్యదర్శి సిహెచ్ శేఖర్, పి సాయికుమార్, అధికార ప్రతినిధి పి బుచ్చిరెడ్డి, కార్యవర్గ సభ్యులు విట్టల్ రెడ్డి, వై జైపాల్ రెడ్డి గా శుక్రవారం నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నవాబుపేట్ మండల అధ్యక్షులు ఏ దయాకర్ రెడ్డి మాట్లాడుతూ... బి ఆర్ ఎస్ పార్టీ అధిష్టానం అధ్యక్షులుగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రైతుబంధు సమయానికిలంగా వచ్చేది కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇప్పటివరకు రైతుబంధు వచ్చిన దాఖలాలు లేవన్నారు. కళ్యాణ లక్ష్మి తో పాటు తులం బంగారం ఇస్తానన్న మాట నేను నిలబెట్టుకోలేని పరిస్థితి నెలకొంది. కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చని ఆరు గ్యారెంటీలు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను మభ్యపెట్టే ఆలోచనలో ఉందన్నారు. రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేస్తానన్న ప్రభుత్వం నేడు ఇంకా అర్హత కలిగి ఉన్న రైతులకు కూడా రుణమాఫీ చేయకపోవడం ఎంతవరకు సమంజసం అన్నారు. హైదరాబాద్ పేరుతో పేదల ఇండ్లు కూలగొడుతూ రోడ్డు మీద పడేస్తున్న ఈ ప్రభుత్వం పేదల పెన్నిధి అనుకుంటే పేదలకు శాపంగా మారిందన్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం హయాంలో ప్రతి ఇంటికి త్రాగునీరు రైతులకు కరెంటు తో పాటు గ్రామాలలో 24 గంటలు కరెంటు టిఆర్ఎస్ ప్రభుత్వం దక్కిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కరెంటు కోతలు ఎక్కువయ్యాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో. బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బార్వాది నరేందర్ రెడ్డి, పురుషోత్తం చారి, మహమ్మద్ గౌస్, మాజీ సర్పంచ్ ప్రకాష్, మాదిరెడ్డిపల్లి మాజీ ఎంపీటీసీ విజయ్ కుమార్, టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ నగర్‌లో అంబరాన్నంటిన బతుకమ్మ సంబురాలు

### పూజిత జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్న భేరీ రామచందర్ యాదవ్


శేరిలింగంపల్లి నీలగిరి వార్త



గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీలో మహిళా సంఘం అధ్యక్షురాలు రజిత రెడ్డి సారథ్యంలో ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు ముఖ్య అతిథిగా పాల్గొన్న హఫీస్ పేట్ మాదాపూర్ కార్పొరేటర్లు పూజిత జగదీశ్వర్ గౌడ్ మరియు కాలనీ అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్. బతుకమ్మ సంబరాలలో చివరి రోజు సద్దుల బతుకమ్మ సంబరాలను కాలనీలోని మహిళలందరూ కాలనీ మహిళా సంఘం అధ్య క్షురాలు రజిత రెడ్డి సారథ్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ సద్దుల బతుకమ్మ అన్నింటి కంటే చాలా విభిన్నంగా ఉంటుంది. ఎనిమిది రోజులతో పోలిస్తే తొమ్మిదో రోజు పేర్చే బతుకమ్మ చాలా పెద్దదిగా ఉంటుంది. ఇదే రోజు దుర్గాష్టమి పండుగ జరుపుకుంటారు. ఈ ఏడాది అష్టమి, నవమి ఒకే రోజు వచ్చాయి. సద్దుల బతుకమ్మ రోజు ఎన్ని రకాల పూలు దొరికితే అన్ని రకాల పూలు అమర్చుకుంటూ ఎత్తైన బతుకమ్మ తయారు చేస్తారు. అలాగే పెద్ద బతుకమ్మతో పాటు చిన్న బతుకమ్మ కూడా పెట్టుకుంటారు. పసుపుతో గౌరీ దేవిని చేసి పూజిస్తారు. అమ్మవారిని పూజించిన తర్వాత పసుపు తీసుకుని మహిళలు ఒకరికొకరు రాసుకుంటారు. తొమ్మిది రకాల నైవేద్యాలు గౌరీదేవికి సమర్పిస్తారు. అనం తరం ఆడవాళ్ళు తలల మీద బతుకమ్మలు పెట్టుకుని కాలనీ చౌరస్తాలో ఉంచి వాటి చుట్టూ చేరి ఆడిపాడతారు. చీకటి పడే వరకు అందరూ ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు అన్నారు. అనంతరం పోయి రావే అంటూ వెంట తీసు కొచ్చిన బతుకమ్మను గంగమ్మ ఒడిలో నిమజ్జనం చేస్తారు. తర్వాత వెంట తెచ్చుకున్న లడ్డూ నైవేద్యాలను ఒకరికొకరు ఆనందంగా పంచుకున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగండ్ల పులిపాటి శ్రీనివాస్, రాగం దయాకర్ యాదవ్, అమర్, ఉపాధ్యక్షులు రాయుడు, కే నరసింహ యాదవ్, లాల్ రెడ్డి, అంజిరెడ్డి, సత్యమ్మ, జయా రెడ్డి, రాధా రాణి రెడ్డి, పుష్ప రెడ్డి, వెంకన్న,గంగమ్మ, సౌజన్య, లక్ష్మి, కావ్య రెడ్డి, ఐశ్వర్య, కృష్ణవేణి, యాదమ్మ, కమలమ్మ, నీలమ్మ, లక్ష్మమ్మ, యువజన నాయకులు రాజు, లవన్ చారి, అశోక్, సాయి చరణ్ పైల్వాన్, బొంగు సైదులు యాదవ్, నరేందర్ గౌడ్, అంజలి భాయ్, కావేరి, కస్తూరి, కాలనీ అసోసియేషన్ సభ్యులు మహిళా సంఘం నాయకులు యువజన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు.

## శ్రీ మహిషాసుర మర్దిని దేవిగా భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ సంతోషిమాత

నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-




దేవి శరన్నవరాత్రి ఉత్సవంలో భాగంగా 9వ రోజు సూర్యా పేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో శు క్రవారము శ్రీ సంతోషిమాత అమ్మ వారు శ్రీ మహిషాసుర మర్దిని దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు భట్టారము వంశీకృష్ణ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ మహిషాసుర మర్దిని దేవి అలంకరణ చేయించిన భక్తులచే కుంకుమార్చనలు నిర్వ హించారు. అమ్మవారి సన్నిధిలో గల శ్రీ చక్రానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భవాని దీక్ష మాల ధారణ స్వాములకు దుర్గా పూజలు నిర్వహించారు. సామూహిక లలితా సహస్రనామ పారాయణంతోపాటు చండీ హెూమం, రుద్ర హెూమం, బ్రాహ్మణ ముత్తైదువులకు సుహాసిని పూజ నిర్వహించారు. శుక్రవారం పురస్కరించుకొని శ్రీ సంతోషి మాత అమ్మవారి ఉద్యాపన వ్రతం, ఒడి బియ్యం, పవళింపు సేవ కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవా లయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశము గుప్తా బ్రా హ్మండ్లపల్లి మురళీధర్, పబ్బా ప్రకాశ్, నరేంద్ర విద్యాసాగర్ రావు, బ్రాహ్మండ్లపల్లి సంతోష్ బ్రాహ్మండ్లపల్లి దేవి దత్తు, బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య, నామిరెడ్డి పాపిరెడ్డి, గోపారపు రాజు, బ్రాహ్మండ్ల పల్లి శివప్రసాద్, కక్కిరేణి పద్మ, నూక రవిశంకర్, మహంకాళి ఉపేందర్, వాసా కృష్ణ, ఎర్రమల్ల ప్రసాద్, పులుసు ఎల్లేష్, మిట్టపల్లి భరత్,ఓరుగంటి కనకరత్నం, ఓరుగంటి జగదీశ్వరి, దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

### ప్రత్యేక పూజలు నిర్వహించిన మున్సిపల్ కమిషనర్

దేవి శరన్నవరాత్రులను పురస్కరించుకొని సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ అమ్మవారి వద్ద ప్రత్యేక పూ జలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుర్గమ్మ తల్లి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. వీరి వెంట మునిసిపల్ అధికారులు డి ఈ సత్య రావు, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం



నీలగిరి వార్త పాలకీడు

పాలకీడు మండలం జాన్ పహాడ్ గ్రామంలో దుర్గా దేవి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా శుక్రవారం దుర్గా దేవి అమ్మవారు నేడు మహిషాసుర మర్దిని రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారి కి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎన్.వి సుబ్బారావు ఆధ్వర్యంలో అమ్మ వారి కి విశేష పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీపీ భూక్యా గోపాల్ నాయక్, జిల్లా నాయకులు మాలోత్ మోతిలాల్ నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి నరసింహారావు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ దుర్గా దేవి ఆశీస్సులతో మండల ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలతో పాడి పంటలతో సుఖ సంతోషాలతో విలసిల్లాలని కోరారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుర్గాదేవి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యా లతో, పాడిపంటలతో,సుఖ సంతోషాలతో విలసిల్లాలని వారు కోరుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు,జిల్లా నాయకులు సైదా నాయక్,మహిళ నాయకురాలు జ్యోతి,ఉమ యూత్ నాయకులు శ్రీకాంత్, సుబ్బు గౌడ్,శేషు,రమేష్ గ్రామ పెద్దలు కోటయ్య తదితరులు పాల్గొన్నారు.



## సి ఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన నిధులు లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే గాంధీ పాల్గొన్న పోతుల రాజేందర్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలువురు వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా 50 మంది లబ్దిదారులకు సి ఎం ఆర్ ఎఫ్ ద్వారా మంజూరైన 21,34,000/- ఇరవై ఒక లక్ష ముప్పై నాలుగు వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబాలకి అందచేసిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ . ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పోతుల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## టి పి సి సి అధ్యక్షుడిని కలిసిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శిరీష సత్తూర్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

దసరా పండుగ సందర్భంగా శేర్లింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శిరీష సత్తూర్ టిపిసిసి ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ని మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ దసరా పండుగ ప్రజలందరికి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలు కలిగేలా ఉండాలని ఆమె కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆమె సోద రుడు ఈవూరు సుజిత్ కుమార్, మధు, గాయత్రితదితరులు పాల్గొన్నారు.

## దసరా శుభాకాంక్షలు తెలియజేసిన మండల కాంగ్రెస్ పార్టీనాయకులు మండవ చంద్రయ్య

### మునగాల మండలప్రజలకు శుభాకాంక్షలు

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 11



మునగాల మండల పరిసర ప్రాంతాల ప్రజానీకానికి విజయదశమి శుభాకాం క్షలు తెలియ జేస్తు న్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండవ చంద్రయ్య, శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ లోనే అతిపెద్ద (పర్వదినం) పండుగ దసరా అని ఈ మండల ప్రజలు ప్రాం తమైన వివిధ గ్రామాల ప్రజలు భక్తిశ్రద్ధలతో భవా నిని ఆరాధిస్తూ జరుపుకునే అతిపెద్ద పండుగ దసరా అన్నారు. మునగాల మండల వ్యాప్తంగా ఉన్న ప్రజలు అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలు ధన ధాన్యాలు పాడిపంటలు తో దసరా పండుగను ఆనందల మధ్య జరుపుకోవాలని నియోజకవర్గ ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

## దసరా శుభాకాంక్షలు తెలియజేసిన బి.ఆర్.ఎస్. పార్టీ జిల్లానాయకులు మునగాల సొసైటీ చైర్మన్ కందిబండ సత్యనారాయణ పద్మావతి దంపతులు,

### మునగాల మండలప్రజలకు శుభాకాంక్షలు

మునగాల ప్రతినిధి నీలగిరి వార్త:అక్టోబర్ 11



మునగాల: మండలపరిసర ప్రాంతాల ప్రజానీకానికి విజయదశమి(దసరా) శు భాకాంక్షలు తెలియ జేస్తు న్నట్లు బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మునగాల సొసై టీ చైర్మన్, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు, కందిబండ సత్య నారాయణ, పద్మ, దం పతులు శుక్రవారం ఒక ప్రక టనలో తెలి పారు. ఈ సం దర్భంగా వారు మాట్లా డుతూ, తెలంగాణలోనే అతిపెద్ద (పర్వదినం) పం డుగ దసరా అని ఈ మండల ప్రజలు వివిధ గ్రామాల ప్రజలు,భక్తిశ్రద్ధలతో దుర్గ మాతాను ఆరాధిస్తూ జరుపుకునే అతిపెద్ద పండుగ దసరాఅన్నారు.మునగాల మండల వ్యాప్తంగా ఉన్న ప్రజలు అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలు ధన ధాన్యాలు పాడిపంటలుతో దసరా పండుగను ఆనందల మధ్య జరుపు కోవాలని మండల ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియ జేస్తున్నట్లు కందిబండ సత్యనారాయణ పద్మ దంపతులు ఓ ప్రకటనలో తెలిపారు.

## హెచ్‌పి పెట్రోల్ బంక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే





దేవరకొండ నీలగిరి వార్త

కొండమల్లేపల్లి మండల పరిధిలోని కొల్ ముంతల్ పహాడ్ గ్రామ సమీపంలో హెచ్ పి పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అనంతరం ఎమ్మెల్యే గని పెట్రోల్ బంక్ యజమాని శాలువాతో సత్కరించారు.నాణ్యమైన పెట్రోల్, డీజిల్‌ను వినియోగదారులకు అందించాలని నిర్వాహకులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి,మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీదర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి, పీసీసీ కార్యదర్శి కొండమల్లేపల్లి పిఎసిఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పల్లా నర్సింహా రెడ్డి,జాల నర్సింహా రెడ్డి,పసునూరి యుగంధర్ రెడ్డి, మాజీ జెడ్ పి టి సి అరుణ సురేష్ గౌడ్, పున్న వేంకటేశ్వర్లు, పి పి ఆర్, యువజన విభాగ నాయకులు కిన్నెర హరికృష్ణ, పట్టణ అధ్యక్షులు యూనూస్,గంధం సురేష్,రాజు నాయక్,యాదగిరి, భాస్కర్,రవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాన్య శ్రీ కాన్షీరాం 18వ వర్ధంతి




నాంపల్లి నీలగిరి వార్త అక్టోబర్ 11:

మండల కేంద్రంలో మాన్య శ్రీ కాన్షిరం 18 వర్ధంతి డి.ఎస్.పి ఆద్వర్యంలో నిర్వహించడం జరిగింది ఆ సంఘం మండల అధ్యక్షులుఇరిగి సుధాకర్ మహారాజ్ మాట్లాడుతూ బుద్ధుడు చూపిన మార్గాన్ని కొనసాగిస్తూ అశోకుని పరిపాలన చేశాడు ఆయన పాలనలో శాసనాలు, శిలఫల్కలు ద్వారా సమాజానికి ఘనమైన చరిత్ర నీ తెలియజేశారు. అనంతరం అంబేద్కర్ ఎన్నో పోరాటాలు చేసి భారత రాజ్యాంగం లో సమస్త హక్కులను, 90%శాతం %దీజ రాజ రా% లో కోసం చేర్చారు. భారత రాజ్యాంగం ద్వారా కాన్షిరాం బహుజన రాజ్యాన్ని నిర్మించారు,ఇకనైనా బీసీ ఎస్సీ ఎస్టీ ల కు న్యాయం జరగాలంటే రాజ్యం మన చేతి లో వుండాలని అని జిల్లా ఉపాధ్యక్షుడు గిరి మహారాజ్ మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్ల ఉపాధ్యక్షుడు గిరి మహారాజ్, గజ్జెల సత్యం , మండల ఉపాధ్యక్షుడు చిరంజీవి మహారాజ్ ,మండల నాయకులు ప్రశాంత్,మోహన్,జగన్ మహారాజ్,రోశయ్య మహారాజ్,సాయి యాదవ్, శివ యాదవ్ తదితరులు పాల్గొన్నారు .

## జేఏసీ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

**బతుకమ్మలో ఆడి పాడిన మహిళలు**

**అంబరాన్ని అంటిన సంబరాలు**

**బతుకమ్మ లాడిన మహిళలకు బహుమతులు అందజేసిన జేఏసీనాయకులు**



మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 11

మునగాల:తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండగ ప్రతీకగా నిలుస్తుందని బీసీ యువజనసంఘం జిల్లాఅధ్యక్షులు కాంగ్రెస్ పార్టీనాయకులు కొంపెల్లి వీరబాబుగౌడ్, కలకోవ రైతు రక్షణఎత్తిపోతలపథకం లిఫ్ట్ వైస్ చైర్మన్ గన్నా నర్సింహారావు,మాజీ ఉపసర్పంచ్ బెల్లంకొండ చిన్న వెంకన్న, లు అన్నారు. సద్దుల బతుకమ్మని పురస్కరించుకొని గురువారం రాత్రి మాజీ సర్పంచ్ మండవ సత్యనారాయణ ఇంటి ఆవరణంలో జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించారు,ముందు మహిళలు పెద్ద ఎత్తున హాజరై బతుకమ్మలు ఆడినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగాబతుకమ్మ ,సంబరాలలో పాల్గొని మాట్లాడుతూ, పువ్వులను పూజించే సంస్కృతి తెలంగాణలోనే ఉందని మహిళలు ఎంతో ఇష్టంగా గొప్పగా ఆడే పండుగ బతుకమ్మ అని తెలిపారు. గౌరమ్మను పూజిస్తూ పువ్వులను ఆరాధించే సంస్కృతి తెలంగాణలో ఉందని తెలిపారు. ఈ సందర్భంగా బతుకమ్మలో పాల్గొన్న మహిళలకు జేఏసీ నిర్వాహకుల ఆధ్వర్యంలో బహుమతులనుఅందజేశారు,ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొంపెల్లి సుజాత వీరబాబు గౌడ్, మాజీ ఎంపీటీసీ గన్న భవాని నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధానకార్యదర్శి పనస విజయ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొంగరి అప్పారావు,మాజీఉపసర్పంచ్ బెల్లంకొండ చిన్న వెంకన్న, మాజీ కోఆప్షన్ సభ్యులు పనసవీరయ్య, మండవ చిన్న సైదులు, ఉప్పరి వెంకటమ్మ, సుంకరి శ్రీనివాసరావు, కుడుముల వీరయ్య, మాజీ వార్డ్ మెంబర్ మునగలేటి వీరబాబు, బచ్చు శ్రీను, దొంతగాని రవి, పనస చిన్న శ్రీను, అమరగాని వీరభద్రంగౌడ్, మహిళా సోదరీమణులు, జేఏసీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**దేవాలయ ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన**

**కళ్యాణ మండపానికి ఎంపీ నిధులతో అభివృద్ధి చేస్తా**

**ఘనంగా సన్మానించిన ఆలయ కమిటీ**



దేవరకొండ నీలగిరి వార్త

దేవి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా నేడు దేవరకొండ పట్టణ పరిధిలోని శ్రీ భక్త మార్కండేయ స్వామి ఆలయానికి సందర్శించి,శ్రీ శ్రీ దుర్గా మాత అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి,అమ్మవారికి పట్టు వస్త్రాలు ఎమ్మెల్యే సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు వనం జగదీశ్వర్ ప్రధాన కార్యదర్శి మస్న కోశాధి కారి చేరుపల్లి యల్లయ్య ఎమ్మెల్యేలను ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయన మాధవరెడ్డి మాజీ సర్పంచ్ పున్నమి వెంకటేశ్వర్లు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శిరం దాసు లక్ష్మమ్మ కృష్ణయ్య, జాల నరసింహారెడ్డి డాక్టర్ వేణుధర్ రెడ్డి, ముప్పి అంజన్ కుమార్, మాజీ ఎం పీపీలు జాన్ యాదవ్, నరసింహారెడ్డి, మారుపాకుల సురేష్ గౌడ్, గాజుల మురళి, గాజుల ఆంజనేయులు ,వనం చంద్రమౌళి , మాజీ మున్సిపల్ చైర్మన్ దేవేందర్, ఉమా మహేశ్వర్ ,మాకం చంద్రమౌళి , చిలువేరు చంద్రమౌళి పగిడిమర్రి,శ్రీనివాస్, గాజుల వినయ్ ,యాదమ్మ, గుర్రం నిరంజన్ ,బోడ నిరంజన్ చిలువేరి నందీశ్వర్ ,యాదమ్మ, పున్నభవనా ఋషి, పున్నఅమరావతి శ్రీనివాస్, పున్న బిక్షమయ్య ,రావిరాల రాజరత్నం, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో దేవి శరన్నవరాత్రులు

**9వ రోజు మహిషాసుర మర్దిని శ్రీ రాజరాజేశ్వరి మాత గజలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనం**



దేవరకొండ నీలగిరి వార్త

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం లో శరన్నవరాత్రి మహోత్సవంలో భాగంగా 9 రోజు శుక్రవారం శ్రీ వాసవి మాత మహిషాసుర మర్దిని అలంకారంతోను శ్రీ రాజ రాజేశ్వరి మాత గజ్జలక్ష్మి అలంకారంతో భక్తులకు దర్శన మిచ్చారు ఉదయం 9 గంటలకు వాసవి మాత అభిషేకం 10.30 గంటలకు 108 మంది వాసవి మహిళలచే కుంకుమ పూజ నిర్వహించారు 11.30 నిమిషాలకు సహస్ర కుంకుమార్చన నిర్వహించారు.

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి నవరాత్రి మహోత్సవంలో భాగంగా నీలా పాండురయ్య సుగుణమ్మ కుమారుడు నీల రవికుమార్ స్వాతి పంచహారతులు బహు కరించారు అనంతరం తీర్థప్రసాద వినియోగం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చేదెళ్ల వెంకటేశ్వర్లు కార్యదర్శి సముద్రాల ప్రభాకర్ కోశాధికారి కొత్త సుబ్బారావు రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ప్రచార కమిటీ చైర్మన్ రాచమల్ల వెంకటేశ్వర్లు వాసవి కళ్యాణ మండపం గౌరవ అధ్యక్షులు వనపర్తి మురళి వాసవి కళ్యాణ మండప అధ్యక్షులు వాస వెంకటేశ్వర్లు మండలాలు అధ్య క్షులు ఆలంపల్లి నరసింహ జిల్లా మాజీ ఆర్య సంఘ అధ్య క్షులు మల్లయ్య కర్నాటి పురుషోత్తం ఆర్యవైశ్య సంఘం సభ్యులు సముద్రాల సహదేవ్ నీల రవికుమార్ స్వాతి నాళ్ళ విజయలక్ష్మి తేలుకుంట్ల రవి శైలజ కాంగ్రెస్ లో బిక్కు మాండ్ల సిద్ధార్థ ఉప్పల శ్రీనివాసులు నీలా సంజీవ్ కుమార్ గట్టు మోహనయ్య ఉప్పల రాంబాబు వాసవి మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయానికి పంచ హారతులు బహుకరించిన నీల రవికుమార్ స్వాతి

**9వ రోజు మహిషాసుర మర్దని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన దుర్గ మాత**

**రవికుమార్ స్వాతి దంపతులను సన్మానించిన పట్టణ ఆర్యవైశ్య సంఘం**

**శ్రీ వాసవి మాత కరుణా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలి**

**నీల రవికుమార్ స్వాతి**



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా తొమ్మిదవ రోజు దేవాలయంలో 108 మంది మహిళల సహస్ర కుంకుమ అర్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చీదెళ్ల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి సముద్రాల ప్రభాకర్, కోశాధికారి కొత్త సుబ్బారావు, తెలిపారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన నీల రవికుమార్ స్వాతి దంపతులు శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయానికి పంచహారతులను శుక్రవారం దేవాలయంలో బహుకరించాలని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులతో అభిషేకాలు అర్చనలు నిర్వహించి దంపతులను ఆశీర్వదించినట్లు ఆయన తెలిపారు. దేవాలయ అభివృద్ధిలో ఆర్యవైశ్యులు భాగస్వామం కావాలని వారు కోరారు. మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ, గౌరవాధ్యక్షులు పానుగంటి మల్లయ్య ,నీల సంజీవ్ కుమార్ ,పురుషోత్తం, నేలంటి కృష్ణయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల భవన స్థలాన్ని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి



నాంపల్లి నీలగిరి వార్త అక్టోబర్ 11:

మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ సమీపంలో ఆర్ అండ్ బి ప్రధాన రహదారికి అనుసంధానమై ఉన్న ఉద్యోగుల భవన స్థలాన్ని కొంతమంది వ్యక్తులు ఆక్రమించి వ్యాపార సముదాయాన్ని నిర్మిస్తున్నారని, ఉద్యోగులను బెదిరిస్తున్నారని, ఉద్యోగుల భవన స్థలాన్ని ఆక్రమించిన వ్యక్తులపై తగు చర్యలు తీసుకొని ఉద్యోగులకు తగిన న్యాయం చేయాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి శుక్రవారం ఉద్యోగులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సంఘం నాయకులు గేర నర్సింహ మాట్లాడుతూ 30 సంవత్సరాల క్రితం ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వివిధ వర్గాల ప్రజలు చందాలు వేసుకొని మూడు గుంటల భూమి 360 చదరపు గజాలు కొనుగోలు చేసి అందులో ఉద్యోగుల భవనం నిర్మాణం కోసం బేస్మెంట్ కూడా నిర్మించడం జరిగిందని వారు వినతి పత్రంలో పేర్కొన్నారు. ఉద్యోగుల భవన స్థలం వ్యాపార కూడలిలో ఉండడంతో అట్టి భూమి కోట్ల రూపాయల విలువ పలుకు తుండడంతో తండ్రి విక్రయించిన భూమిని కుమారుడు బేస్‌మెంట్‌ను ధ్వంసం చేసి ఇతరులకు విక్రయించి సొమ్ము చేసుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం ఉద్యోగుల భవన స్థలంలో నిర్మించిన భవనాన్ని ఉద్యోగులకు అప్పగించాలని, అక్రమనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని వారు కోరారు.

ఉద్యోగులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సంబంధిత అధికారులతో మాట్లాడి, తగిన చర్యలు తీసుకొని ఉద్యోగుల భవన స్థలాన్ని కాపాడి వారికి తగిన న్యాయం చేస్తానని, ఎవరు ఎలాంటి బెంగ పెట్టుకోవాల్సిన అవసరం లేదని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తమకు హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. ఫిర్యాదు అందజేసిన వారిలో మునుగోడు నియోజకవర్గంలో ఉపాధ్యాయులు పెరిక నరసింహ,బిక్కుమల్ల రాములు, నాంపల్లి సైదులు, ఆంజనేయులు, నరేష్, తదితరులు ఉన్నట్లు వారు పేర్కొన్నారు.

## దసరా శుభాకాంక్షలు తెలియజేసిన డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి

**దేవరకొండ నియోజకవర్గం ప్రజలకు శుభాకాంక్షలు**



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ నియోజకవర్గం ప్రజానీకానికి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు పిసిసి కార్యదర్శి కొండమల్లేపల్లి పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలోనే అతిపెద్ద (పర్వదినం) పండుగ దసరా అని గిరిజన ప్రాంతమైన దేవరకొండ నియోజకవర్గం లో భక్తిశ్రద్ధలతో గిరిజనులు అంబా భవానిని ఆరాధిస్తూ జరుపుకునే అతిపెద్ద పండుగ దసరా అన్నారు. నియోజకవర్గ ప్రజలు అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలు ధన ధాన్యాలు పాడిపంటలు తో దసరా పండుగను ఆనందల మధ్య జరుపుకోవాలని నియోజకవర్గ ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

## కలకోవకాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు



మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 11

మునగాల: మండలపరిధిలోని కలకోవ గ్రామంలో గురువారం రాత్రి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పనస శంకర్ ఆధ్వర్యంలో కనుల పండగ సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగానిర్వహించారు, ఈ సందర్భంగావారు మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక తెలంగాణ మహిళల ఆత్మను ప్రతిపాదించే ఒక ప్రత్యేకమైన ఉత్సవం, బతుకమ్మ పండుగని పూలను పూజించే ప్రత్యేకత ఈ పండుగని బతుకమ్మ సంబరాలలో మహిళా సోదరీ సోదరీమణులు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేసినందుకు ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖఅధ్యక్షులు పనస శంకర్, మాజీ అధ్యక్షులు మాజీ ఉపసర్పంచ్ పాతకోట్ల బాలయ్య, మాజీ సర్పంచ్ సిర్ర శ్రీనివాస్, పనస సింహాద్రి, గుండు వెంకటేశ్వర్లు,పనస సైదులు, పనస అంజయ్య, మునగలేటి వీరబాబు,గద్దల అశోక్, పనస లక్ష్మి శంకర్, గుండు భద్రమ్మ, అమరగాని సైదమ్మ,మాజీవార్డ్ నెంబర్ పాతకోట్ల వీరలక్ష్మి,సునీత, శారద, తదితరులు పాల్గొన్నారు.

## కొండమల్లేపల్లి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో దేవి శరన్నవరాత్రులు

**దేవి శరన్నవరాత్రులకు సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలియజేసిన పట్టణ ఆర్యవైశ్య సంఘం**

**భక్తులకు అన్నప్రసాదం**

**దసరా పురస్కరించుకొని దేవాలయంలో పాలపిట్ట దర్శనం**



దేవరకొండ నీలగిరి వార్త

కొండమల్లేపల్లి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో తొమ్మిదవ రోజు మహిసాసుర మర్దిని దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిందని పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సముద్రాల ధనయ్య ప్రధాన కార్యదర్శి దాచేపల్లి నరేందర్ కోశాధికారి కర్నాటి శ్రీనివాసులు తెలిపారు. ఉదయం దేవాలయంలో అమ్మవారికి అభిషేకాలు అర్చనలు నిర్వహించినట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవ రాత్రులుగా పూజలు అందుకున్న దుర్గామాత ప్రజలందరిపై కరుణాకటాక్షాలు ఉంచాలని వారి కోరారు. దుర్గామాత పూజలో పాల్గొన్న దంపతులకు అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలు విద్య ఉద్యోగ ప్రాప్తి కలగాలని ఆయన తెలిపారు దేవాలయ అభివృద్ధికి సహకరించి దేవీ శరన్నవరాత్రుల్లో దాతలుగా వ్యవహరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు వారు తెలిపారు. ప్రతి తొమ్మిది రోజులుగా అన్న ప్రసాద కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించామని అన్న ప్రసాద కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. దేవాలయ అభివృద్ధికి సహకరించి భగవంతుని కృపకు పాత్రులు కావాలని వారు కోరారు. కండె శ్రీకాంత్ సౌమ్య, నాళ్ల శేఖర్ అనిత, సోమ శోభన్ బాబు అనిత, సముద్రాల ధనయ్య సుకన్య, సముద్రాల శివ వాణి, దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సముద్రాల ధనయ్య ,ప్రధాన కార్యదర్శి దాచేపల్లి నరేందర్, కోశాధికారి కర్నాటి శ్రీనివాస్, నీల లక్ష్మయ్య కమిటీ సభ్యులు ఆర్యవైశ్య బంధువులు మహిళలు పాల్గొన్నారు.

## ఇంద్రకీలాద్రిలో ఎంపీ వద్దిరాజు

**దుర్గమ్మకు కుటుంబసభ్యులతో ప్రత్యేక పూజలు**





**ఖమ్మం నీలగిరి ప్రతినిధి అక్టోబర్ 11:** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర శుక్రవారం తన కుటుంబ సభ్యులతో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీకనకదుర్గ అమ్మ వారిని దర్శించుకున్నారు. ఎంపీ రవి చంద్ర తన ధర్మ పత్ని విజయలక్ష్మీ, కూతురు డాక్టర్ గంగాభవానిలతో కలిసి ఆలయానికి చేరుకోగా అధికారులు, వేద పం డితులు పూర్ణ కుంభం, మేళతాళాలతో స్వాగతం పలికారు. గర్భగుడిలో తమ గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు జరిపించారు. వేద పండితులు వారికి ఆశీర్వ చనాలు పలికి, అమ్మవారి కుంకుమ ప్రసాదం, చిత్ర పటాన్ని బహూకరించారు. ఆలయం వద్ద ఎంపీ వద్దిరాజును మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, సినీనటులు అశోక్ కుమార్,అనన్య నాగండ్ల తదితర ప్రముఖులు కలిశారు.

## మునుగోడు అభివృద్ధిలో రాజీ పడే ప్రసక్తే లేదు

**కులమత బేధాలు తారతమ్యాలు హెచ్చుతగ్గులు గొప్ప పేద లాంటి బేధాలు లేకుండా చేయడమే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఉద్దేశం**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారికి స్కూలు మంజూరు చేసినందుకు మునుగోడు నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలు**





**మునుగోడు నీలగిరివార్త: అక్టోబర్ 11**

మునుగోడు ప్రజలకు రావలసిన హక్కుల విషయంలో నిధుల విషయంలో అభివృద్ధి విషయంలో ఏ త్యాగానికైనా ఏ పోరాటానికైనా సిద్ధమే రాజీ పడేది లేదు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ శంకుస్థాపన కార్యక్రమంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి .మునుగోడు, నీలగిరి వార్తా ప్రతినిధి, అక్టోబర్ 11: మునుగోడు అభివృద్ధి విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఏ త్యాగానికైనా సిద్ధమని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి శుక్రవారం మునుగోడు లోని కల్వకుంట్ల గ్రామపంచాయతీ పరిధిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేడింగ్ రెసిడెన్షియల్ స్కూల్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది స్కూల్ కాదు దేవాలయం అని మండలానికి ఆరు పాఠశాలల చొప్పున 50 పాఠశాలలు కట్టించే బాధ్యత నాది అనిఅభివృద్ధి విషయంలో తెలంగాణ మొత్తం వచ్చి మునుగోడు ను చూసి వెళ్లాలి అని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మునుగోడు నియోజకవర్గంలో విద్యా వైద్య విషయంలో నిర్లక్ష్యం జరిగింది అని దానిని సరి చేయాల్సిన బాధ్యత నాతోపాటు మీ అందరి పైన ఉంది ఆయన గుర్తుకు చేశారు.తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ చూసినా మాట బెల్ట్ షాపుల నిర్మూలన జరగలేదని మునుగోడు లో బెల్ట్ షాపులు మూసివేయడం జరిగిందని తెలంగాణ రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో ఇదే మాట్లాడుకుంటున్నారని ఆయన తెలిపారు. మీ గ్రామాల అభివృద్ధి జరగాలంటే విద్య వైద్యం వికసించాలంటే ప్రజలందరూ బెల్ట్ షాపుల విషయంలో కఠినంగా వ్యవహరించాలి ఆయన పిలుపునిచ్చారు. గతంలో కులమత బేధాలు లేకుండా అందరూ ఒకే చోట చదువుకున్నాం మళ్లీ ఇప్పుడు అదే పద్ధతిలో ఈ కొత్త స్కూల్స్ ప్రారంభిస్తున్నాం అనికులమత బేధాలు తారతమ్యాలు హెచ్చుతగ్గులు గొప్ప పేద లాంటివి ఏవి ఉండకుండా చేయాలి అంటే ఇటువంటి స్కూల్స్ రావాలి అని ఆయన తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారికి స్కూలు మంజూరు చేసినందుకు మునుగోడు నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలు అని 2018లో అతిరథ మహారదులు ఓడిపోయినప్పటికీ మునుగోడు ప్రజలు నన్ను గెలిపించారు అని మునుగోడు అభివృద్ధి కోసం అసెంబ్లీలో అహర్నిశలు కొట్లాడినా రాజీనామాతో ప్రభుత్వాన్ని మునుగోడు ప్రజల కాల దగ్గరికి తీసుకొస్తే 600 కోట్ల రూపాయల నిధులు వచ్చాయి అని మునుగోడు అభివృద్ధి కోసం రాత్రింబవళ్లు ఆలోచన చేస్తున్నఅని కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులు కట్టి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని జిల్లా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సోదరులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి జిల్లా ప్రాజెక్టుల విషయంలో అభివృద్ధిలో రాజీ పడడం లేదు అని త్వరలోనే ఎస్ ఎల్ బి సి సొరంగ మార్గం బ్రాహ్మణ వెల్లంల శివన్నగూడెం ప్రాజెక్టు పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పూర్ణచంద్రరావు, ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, తాజా మాజీఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యార్ధులకు విద్యా బోధన

- 657 కోట్లతో ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పన
- క్రీడలను ప్రోత్సహించేలా విద్యార్థులకు సదుపాయాలు కల్పన
- విద్యతో పాటు నైపుణ్యాల పెంపుదలకు ప్రాధాన్యత
- యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి





**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్ 10:** జిల్లాలోని బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించేందుకు ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి, ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ వద్ద చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘు రాంరెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నాయకత్వంలో శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా 28 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లకు శంకుస్థాపనలు చేసుకుంటున్నామని,హాపాలేరు నియోజకవర్గంలో ముందుగా నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందని అన్నారు. విద్యా, వైద్యం పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. విద్య పట్ల గడిచిన 10 నెలల కాలంలో పేదలకు మంచి చేయాలని ఉద్దేశంతో చేసిన పనిని గమనించాలని అన్నారు. 657 కోట్లు ఖర్చు చేసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పన చేశామని అన్నారు. గడిచిన 10 ఏళ్ళలో పెండింగ్ లో ఉన్న 22 వేల టీచర్ల పదోన్నతులు, 34 వేల టీచర్ల బదిలీల ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేశామని, మెగా డీఎస్సీ ద్వారా 11 వేల 6 పోస్టులు రికార్డు సమయంలో భర్తీ చేశామని అన్నారు. పేద ప్రజల పిల్లలు కూడా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్య అందుకునే దిశగా 125 నుంచి 150 కోట్లు ఖర్చు చేసి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నామని,హానేడు మొదటి విడతలో 28 పాఠశాలలకు శంకుస్థాపన చేస్తున్నామని , భవిష్యత్తులో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఇటువంటి పాఠశాలల నిర్మాణం జరుగుతుందని అన్నారు. విద్యతో పాటు క్రీడలను ప్రోత్సహించేలా విద్యార్థులకు అవసరమైన సదుపాయాలను ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో కల్పించడం జరుగుతుందని అన్నారు.హా 25 ఎకరాల విస్తీర్ణంలో క్రికెట్, ఫుట్ బాల్, బాస్కెట్ బాల్, టెన్నిస్ వంటి క్రీడలు ఆడేందుకు వీలుగా అవసరమైన మైదానాలు, కోర్టులు ఏర్పాటు చేస్తామని అన్నారు. సుమారు 2750 నుంచి 3 వేల మంది విద్యార్థులు ఉండే విధంగా వసతి సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో ఉన్న వసతుల కంటే 100 రెట్లు మెరుగ్గా మన ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థలో ఉంటాయని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ విద్య పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధితో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు.విద్యతో పాటు యువతకు అభిరుచి ఉన్న రంగాలలో అవసరమైన నైపుణ్యాలను అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్ యునివర్సిటీ ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహేంద్ర చైర్మన్‌గా ఏర్పాటు చేసిందని, దీని భవన నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి ఫోర్త్ సిటీలో శంకుస్థాపన చేశారని, ఇంటిగ్రేటెడ్ విద్యాసంస్థలలోహాకూడా శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న 65 ప్రభుత్వ ఐటిఐ లను టాటా కంపెనీతో టై అప్ చేసి ప్రభుత్వ వాటా 300 కోట్ల, ప్రైవేట్ రంగం నుంచి 2400 పైగా కోట్లు కేటాయించి వాటిని అడ్వాన్స్ ట్రైనింగ్ కేంద్రాలుగా తీర్చిదిద్దు తున్నామని, వీటిలో శిక్షణ తర్వాత విద్యార్థులకు నేరుగా టాటా, అపోలో వంటి ప్రముఖ ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగాలు లభించేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘు రాంరెడ్డి మాట్లాడుతూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల వంటి సౌకర్యం ప్రపంచంలో ఎక్కడా లేదని, ఇది చాలా ప్రత్యేకమైందని ఎస్సి, ఎస్టీ, బీసి, మైనారిటీ వర్గాల పిల్లలు ఒకే చోట చదువుకునేందుకు అవసరమైన సౌకర్యాలతో ప్రభుత్వం దీన్ని నిర్మిస్తుందని అన్నారు.హాతీయ విద్యా కమిషన్ నూతన పాలసీ ప్రకారం క్లాస్ రూమ్ సైజు, ల్యాబ్ సైజ్ పాటిస్తూ భవన నిర్మాణాలు జరిగేలా చూడాలని ఎంపీ కలెక్టర్ కు సూచించారు.హావిద్యార్థులు చాలా మంది ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ కు చదువుకునేందుకు వస్తారని, ఇటువంటి పాఠశాలను నిర్మించడం ద్వారా ఆ అవసరం రాదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కలెక్టర్ మ్రేనాల్ శ్రేష్ఠ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఖమ్మం రూరల్ మండలం తహాశీల్దార్ రాంప్రసాద్, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్య ప్రాథమిక అంశంగా ప్రజా ప్రభుత్వం పటిష్ట చర్యలు





**రఘునాథపాలెంను ఆదర్శంగా మండలంగా తీర్చిదిద్దుతున్నాం**

**పిల్లలు చెడు అలవాట్లకు బానిస కాకుండా జాగ్రత్త పాటించాలి**

**మంచుకొండ లిఫ్ట్ పనులు త్వరలో ప్రారంభం**

**వైఐఐఆర్ ఇఎస్ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్10:** విద్య ప్రాధాన్యత అంశంగా ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తుందని, పేద ప్రజలకు ప్రపంచంతో పోటీపడే విద్యహాందే దిశగా పటిష్ట చర్యలు తీసుకుంటామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం మంత్రి, రఘునాథపాలెం మండలం జింకలతండా వద్ద యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యా సంస్థల పనులకు, ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ సమాజానికి కావలసిన అత్యంత ప్రాధాన్యత అంశం విద్య అని, ముఖ్యమంత్రి పదవిలో వచ్చిన దగ్గర నుంచి గత 20, 30 సంవత్సరాలుగాహాప్రభుత్వాలు విద్యపై ఆశించిన స్థాయిలో శ్రద్ధ పెట్టకపోవడం వల్ల మన విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడలేకపోతున్నారని ఆలోచించి, ప్రపంచంతో పోటీ పడే విధంగాహానైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులతో విద్యార్థులకు విద్యాబోధన అందించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. మానవజాతి పురోగతికి అవసరమైన విద్య, వైద్యం పకడ్బందీగా ఉండటం చాలా అవసరమని, దీనిని గమనించిన రాష్ట్ర ముఖ్యమంత్రి విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత కల్పించారని అన్నారు. అభివృద్ధి పరంగా మన దేశం కంటే చాలా దేశాలు ముందు ఉన్నాయని, వాటితో పోటీ పడాలంటే మన విద్యార్థులకు మంచి శిక్షణ కావాలని, అందులో భాగంగా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల రూపకల్పన చేశామని అన్నారు. గతంలో ఏర్పాటు చేసిన గురుకుల పాఠశాలల్లో అరకొర వసతులతో పిల్లలు ఇబ్బంది పడ్డారని, ఆ పరిస్థితి మరోసారి రావద్దని ఒక్కొక్క పాఠశాలకు 300 నుంచి 350 కోట్లు ఖర్చు చేసి ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థలను నిర్మిస్తున్నామని అన్నారు. ఈ భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ కు సూచించారు. మంచి భారతదేశ పౌరులు ఎలా ఉండాలని చాటే విధంగా తయారు చేసే స్వామి నారాయణ ట్రస్ట్ కంటే మిన్నగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పిల్లలను తయారు చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని అన్నారు. రాష్ట్రానికి ఆదర్శంగాహారఘునాథ పాలెం మండలాన్ని తీర్చిదిద్దుతున్నామని మంత్రి అన్నారు.హామండలం లో ప్రభుత్వ భూములు మార్క్ చేసి పెట్టుకోవాలని, ఇస్కాన్ పాఠశాల, కిచెన్, కృష్ణ దేవాలయంహాఏర్పాటు అవుతాయని మంత్రి కలెక్టర్‌కు తెలిపారు. స్వామి నారాయణ, సమీకృత విద్యాలయాలు, మెడికల్ కాలేజీలు రఘునాథపాలెం మండలంలో ఏర్పాటు అయ్యాయని, ఇస్కాన్ సంస్థ కూడా ఈ మండలానికి వచ్చే దిశగా ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. మన పిల్లలు చిన్న వయసులోనే గంజాయి డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలకు అలవాటు అవుతున్నారని, పాఠశాల విద్యార్థుల తల్లి దండ్రులు ఎప్పుడు పిల్లలను కనిపెట్టుకొని ఉండాలని అన్నారు. డ్రగ్స్, గంజాయిపై మరింత దృష్టి పెట్టాలని, వీటిని ఉక్కు పాదంతో అణిచివేయాలని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ మన పిల్లలు భవిష్యత్తు కోసం 5 వేల కోట్లు ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. బుగ్గ వాగు నీళ్ళ ఈ మండలానికి తేవడానికి కాలువల కొరకు భూములు ఇస్తే తీసుకొని వస్తానని, లేని పక్షంలో సాగర్ లిఫ్ట్ ద్వారా ఈ మండలానికి నీళ్ళు తెస్తానని అన్నారు.హా మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు త్వరలో ప్రారంభించి వేగవంతంగా పూర్తి చేస్తామని అన్నారు. ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల ద్వారా అన్ని కులాలు, మతాల వారు కలిసి ఒకచోట చదువుకునే అవకాశం లభిస్తుందని అన్నారు.హాదీని వల్ల అందరూ సామరస్యంగా బాగా చదివే అవకాశం ఉందని, దీని వల్ల ప్రతి వర్గానికి లాభం చేకూరుతుందని, సమీకృత రెసిడెన్షియల్ విద్యాసంస్థలు నిర్మిస్తున్నందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, నగర కార్పొరేటర్ కమర్తపు మురళి, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**కలకోవ గ్రామంలో, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ప్రజాసంఘాలు, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు"**

**ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం పార్టీ నాయకులు తెలంగాణ రైతు సంఘం రాష్ట్రఉపాధ్యక్షులు కామ్రేడ్ బుర్రి శ్రీరాములు**



**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 11**

మునగాల: మునగాల మండల పరిధిలోని కలకోవ గ్రామంలో, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక.. తెలంగాణ మహిళల ఆత్మను ప్రతిబింబించే ఒక ప్రత్యేకమైన ఉత్సవం.. తొమ్మిది రోజుల పూల పండుగ ఎంగిలి పూల బతుకమ్మతో మొదలై దుర్గాష్టమి రోజున గురువారం రాత్రి సద్దుల బతుకమ్మతో కన్నుల పండుగగా ముగిసింది. కలకోవ గ్రామంలో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ప్రజాసంఘాలు మరియు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళలకు బతుకమ్మ సంబరాలు అబ్బురపరిచాయి గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ నాయకులు తెలంగాణ రైతుసంఘంరాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ బుర్రి శ్రీరాములు,హాజరైనారు సిపిఎం గ్రామశాఖ ఆధ్వర్యంలో బతుకమ్మను పేర్చిన ప్రతిమహిళకు ప్రత్యేక కానుకగా బహుమతులను ప్రకటించారు ఈ సద్దుల బతుకమ్మ మిగతా బతుకమ్మల కంటే కాస్త భిన్నంగా వీలైనంత పెద్దగా వివిధ రకాల ఎక్కువ పూలతో తయారు చేస్తారు. పక్కన మరో చిన్న బతుకమ్మను కూడా పేరుస్తారు. అలాగే పసుపుతో తయారు చేసిన గౌరీదేవిని కూడా పూజిస్తారు చివరగా గౌరమ్మను మహిళలు అంతా ముఖానికి రాసుకుంటారు. ఈ పండుగను మహిళలు ఎంతో ఇష్టంతో సంతోషంగా జరుపుకుంటారు. ఈ పండుగ ప్రజలకు ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని సూచిస్తుందని, మన సాంప్రదాయాన్ని భవిష్యత్ తరాలకు అందించేలా ముందుకు తీసుకెళ్లాలని గ్రామపెద్దలు పిలుపునిచ్చారు.కలకోవ గ్రామంలో గన్న కోటేశ్వరావు ఇంటి దగ్గర బతుకమ్మ సంబరాలు నిర్వహించి చెరువు కట్ట దగ్గర మహిళలందరూ తాము ఎంతో అందంగా పేర్చి బతుకమ్మలను మేళతాళాలతో ఊరేగింపుగా తీసుకొచ్చి ఒకచోట చేర్చినారు. అనంతరం గ్రామంలోని మహిళలందరూ ఒకచోట కలవడంతో సందడి నెలకొన్నది. ఒకరికొకరు సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన బతుకమ్మ పాటలకు అనుగుణంగా కోలాటాలతో నృత్యం చేసి మురిసిపోయారు. తదుపరి బతుకమ్మలనుచెరువులో వదిలి పెట్టి బతుకమ్మ మా బ్రతుకులను చల్లగా చూడని కోరుకుంటూ ఇండ్లకు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీనాయకులు మండవ వెంకటాద్రి,సురభి మాజీ ఎంపీటీసీ సురభి రేణుక వెంకటనారాయణ, మండవ చిన్న వెంకన్న, మండ ధర్మరాజు, మాజీ సొసైటీ డైరెక్టర్ కందిబండ శ్రీనివాస్, మండవ శాంతి, బుర్రి రాజు, పాతకోట్ల లింగయ్య, కొంపెల్లి లింగయ్య,మండవ వెంకటరమణ, కుంభజడ వెంకట కోటమ్మ, కుంభజడ నాగమ్మ,తదితరులు పాల్గొన్నారు...

## సూర్యాపేట నియోజకవర్గ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

**మాజీమంత్రి వర్యులు,సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి**



**నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-** విజయదశమి పర్వదినం సందర్భంగా సూర్యాపేట నియోజకవర్గ ప్రజలకు మాజీ మంత్రి వర్యులు, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలందరికి అన్నింటా శుభం చేకూరాలని వేడుకున్నారు. లోక కంఠకుడైన మహిషా సురుడిని జగన్మాత సంహరించినందుకు, దుష్ట శక్తులపై దైవశక్తుల విజయానికి ప్రతీకగా ఈ పండుగ జరుపుకుం టున్నామని వివరించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి అని, ఎప్పటికైనా మంచిదే అంతిమ విజయమని మానవాళికి చాటి చెప్పిందని ఆయన తెలిపారు. దసరా పండుగలో మన సాంప్రదాయం, సంస్కృతితో పాటూ ఆత్మీయత ఉందన్నారు. జగన్మాత ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా సుఖశాంతులతో, సిరి సంపదలతో తులతూగాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు కలిగేలా దుర్గామాత దీవెనలు, ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు.